జాతీయ తెలుగు దినపత్రిక
RNI - TGTEL/25/A0348

# సందేశ టైమ్స్

నిజం దాగదు – వార్త ఆగదు

తెలుగు పత్రికా రంగంలో నూతనంగా అడుగుపెట్టి విశేష ప్రజాదరణతో ముందుకు సాగుతున్న మన 'సందేశం టైమ్స్' తెలుగు దిన పత్రికలో పని చేయుటకు రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి స్టాఫ్ రిపోర్టర్స్ కావలెను. అలానే మండల స్థాయి రిపోర్టర్స్ కావలెను.కొత్త వారికీ అవకాశం కలదు

ఎడిటర్ : 90520 45435

PUBLISHED: TG & AP | సంపుటి : 1 | సంచిక: 155 | శనివారం 1 ,నవంబర్ , 2025 | పేజీలు : 8 | వెల 2 /-

Published from :Adilabad, Bhadradri Kothagudem, Hanumakonda, Hyderabad, Jagtial, Jangaon, Jayashankar Bhupalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahbubnagar, Mancherial, Medak, Medchal-Malkajgiri, Mulugu, Nagarkurnool, Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Ranga Reddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal, and Yadadri Bhuvanagiri.

## అమెరికా-భారత్ మధ్య కీలక రక్షణ ఒప్పందం

### ఆసియాన్ రక్షణ మంత్రుల సమావేశం



పదేళ్ల పాటు ఉండే ఒప్పందంపై సంతకం చేసిన ఇరుదేశాలు

రాజ్‌నాథ్‌తో భేటీ కావడం సంతోషంగా ఉందన్న అమెరికా రక్షణ మంత్రి

అమెరికా, భారత దేశాల మధ్య కీలక రక్షణ ఒప్పందం కుదిరింది. మలేషియాలో ఆసియాన్ రక్షణ మంత్రుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్‌లు సమావేశమయ్యారు. ఇరు దేశాల మధ్య వ్యూహాత్మక, భద్రత సహకారాన్ని పెంపొందించేందుకు ఉద్దేశించిన ఈ ఒప్పందం పదేళ్ల పాటు కొనసాగనుంది. ఈ సందర్భంగా హెగ్సెత్ సామాజిక మాధ్యమ వేదిక 'ఎక్స్' ద్వారా స్పందిస్తూ, పదేళ్ల రక్షణ ఒప్పందంపై సంతకం చేయడానికి రాజ్‌నాథ్ సింగ్‌తో సమావేశం కావడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ఇది ఇరు దేశాల రక్షణ భాగస్వామ్యాన్ని ముందుకు తీసుకువెళు తుందని ఆయన అన్నారు. సమన్వయం, సమాచారంతో పాటు సహకారాన్ని మరింతగా పెంచుకుంటామని, తమ రక్షణ సంబంధాలు మరింత బలంగా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.

# అమరావతి పనుల్లో జాప్యం వద్దు... గడువులోగా పూర్తి చేయాల్సిందే: సీఎం చంద్రబాబు

### అమరావతి నిర్మాణ పనుల పురోగతిపై సీఎం చంద్రబాబు సమీక్ష

- నిర్దేశిత గడువులోగా నిర్మాణాలు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం
- పనుల్లో వేగంతో పాటు నాణ్యతా ప్రమాణాలు పాటించాలని స్పష్టీకరణ
- రైతులకు రిటర్నబుల్ ప్లాట్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలని సూచన
- రాజధాని సుందరీకరణ, పచ్చదనంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశం
- ప్రతి 15 రోజులకు ఒకసారి పనుల పురోగతిని సమీక్షిస్తానని వెల్లడి



అమరావతి, అక్టోబర్ 31(సందేశం టైమ్స్) : రాజధాని అమరావతి నిర్మాణ పనుల్లో ఎలాంటి జాప్యం జరగకూడదని, నిర్దేశించుకున్న గడువులోగా పనులు పూర్తి చేయాల్సిందేనని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. నిర్మాణాల్లో వేగంతో పాటు నాణ్యత విషయంలో కచ్చితమైన ప్రమాణాలు పాటించాలని సూచించారు. శుక్రవారం తన క్యాంపు కార్యాలయంలో మంత్రి నారాయణ, సీఆర్డీఏ, ఏడీసీఎల్, ఆర్థిక శాఖల ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజధానిలో చేపట్టిన భవన నిర్మాణాల పురోగతి, సుందరీకరణ పనులు, రైతులకు రిటర్నబుల్ ప్లాట్ల రిజిస్ట్రేషన్ వంటి అంశాలపై సీఎం చర్చించారు. ఏయే నిర్మాణాలు ఎంతవరకు పూర్తయ్యాయి, ఎంతమంది వర్క్ ఫోర్స్ అందుబాటులో ఉన్నారు, నిర్మాణ సంస్థలు అవసరమైన మెషినరీ, మెటీరియల్‌ను సమకూర్చుకున్నాయా అనే వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనుల పురోగతిని ప్రతి 15 రోజులకు ఒకసారి తానే స్వయంగా సమీక్షిస్తానని చంద్రబాబు వెల్లడించారు. ఇటీవల కురిసిన వర్షాల వల్ల పనుల్లో కొంత జాప్యం జరిగినా,

మిగతా 2లో...

## సర్దార్‌కు సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ ఘన నివాళులు




అమరావతి, అక్టోబర్ 31(సందేశం టైమ్స్) : భారత తొలి ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఘన నివాళులర్పించారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా మహనీయుడు సర్దార్‌ను స్మరించుకున్నారు. జాతీయ ఐక్యతకు పునాది వేసిన సుస్థిర జాతి శిల్పి పటేల్ అని ముఖ్యమంత్రి అన్నారు. దేశ ఐక్యతకు సర్దార్ ఎంతో కృషి చేశారని మంత్రి లోకేష్ వెల్లడించారు.

చంద్రబాబు ట్వీట్..

'భారత రాజ్యాంగంలో పౌరులకు ప్రాథమిక హక్కులు మాత్రమే కాదు, వాటిని కాపాడే బాధ్యత కూడా ప్రతి పౌరుడిదని బోధించిన మహనీయ దార్శనికుడు... ఉక్కు సంకల్పంతో దేశాన్ని ఏకతాటిపైకి తీసుకువచ్చి, జాతీయ ఐక్యతకు పునాది వేసిన సుస్థిర జాతి శిల్పి... దేశ సమగ్రతకు మార్గదర్శకుడైన సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా ఆ మహనీయుని ఆత్మస్ఫూర్తికి నివాళులు' అంటూ సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు.

## ఫలించిన చర్చలు.. ఏపీలో ఎన్టీఆర్ వైద్య సేవలు మళ్లీ ప్రారంభం




### ప్రైవేటు ఆసుపత్రుల్లో ఇటీవల నిలిచిపోయిన ఎన్టీఆర్ వైద్య సేవలు

కొనసాగించేందుకు అంగీకరించిన యాజమాన్యాలు ప్రభుత్వంతో జరిగిన చర్చలు విజయవంతం బకాయిలు చెల్లిస్తామని హామీ ఇచ్చిన సర్కార్ కొద్దిరోజులుగా తీవ్ర ఇబ్బందులు పడిన రోగులు


అమరావతి, అక్టోబర్ 31(సందేశం టైమ్స్) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని రోగులకు ఊరటనిచ్చే వార్త. కొద్దిరోజులుగా ప్రైవేటు నెట్ వర్క్ స్పెషాలిటీ ఆసుపత్రుల్లో నిలిచిపోయిన ఎన్టీఆర్ వైద్య సేవలు తిరిగి ప్రారంభమయ్యాయి. పెండింగ్ బకాయిల విడుదల విషయమై ప్రభుత్వానికి,

మిగతా 2లో...

## కుంచనపల్లి కాశీ విశ్వేశ్వరస్వామి ఆలయ పునఃనిర్మాణానికి మంత్రి లోకేశ్ శంకుస్థాపన

కుంచనపల్లిలో శ్రీ కాశీ విశ్వేశ్వరస్వామి ఆలయ పునఃనిర్మాణ పనులు ప్రారంభం ముఖ్య అతిథిగా హాజరైన ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేశ్ వేదమంత్రాల నడుమ భూమిపూజ చేసి ప్రత్యేక పూజలు చేసిన మంత్రి ఆలయ పునఃనిర్మాణ శిలాఫలకాన్ని ఆవిష్కరించిన నారా లోకేశ్ మంత్రికి బాణసంచాతో ఘనంగా స్వాగతం పలికిన గ్రామస్తులు కార్యక్రమంలో పాల్గొన్న పలువురు కూటమి నాయకులు, అధికారులు

2లో



అమరావతి, అక్టోబర్ 31(సందేశం టైమ్స్) : మంగళగిరి నియోజకవర్గం, తాడేపల్లి మండలం కుంచనపల్లిలో శ్రీ గంగా, శ్రీ అన్నపూర్ణాదేవి సమేత శ్రీ కాశీ విశ్వేశ్వరస్వామి ఆలయ పునఃనిర్మాణ పనులకు రాష్ట్ర ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేశ్ శుక్రవారం శంకుస్థాపన చేశారు.

## పాండురంగ స్వామి ఉత్సవాలు.. పట్టువస్త్రాలు సమర్పించిన మంత్రి



2లో

కృష్ణా జిల్లా, అక్టోబర్ 31(సందేశం టైమ్స్) : జిల్లాలోని మచిలీపట్నంలో చిలకలపూడి పాండురంగ స్వామి ఉత్సవాలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. నేటి (శుక్రవారం) నుంచి ఆరు రోజుల పాటు స్వామి వారి ఉత్సవాలు ఘనంగా జరుగనున్నాయి. ఉత్సవాల సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర సతీసమేతంగా స్వామి వారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. ఆలయానికి వచ్చిన మంత్రికి మేళతాళాలు, పూర్ణ కుంభంతో ఉత్సవ కమిటీ స్వాగతం పలికింది. ఆపై స్వామివారిని దర్శించుకుని..

## సునీతపై వివేకా హత్య కేసు నిందితుల సంచలన ఆరోపణలు




మిగతా 2లో...

అమరావతి, అక్టోబర్ 31(సందేశం టైమ్స్) : మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో మరింత లోతైన దర్యాప్తు చేయాలంటూ సునీతారెడ్డి వేసిన పిటిషన్‌పై (శుక్రవారం) సీబీఐ కోర్టులో విచారణ జరిగింది. కోర్టు ఆదేశాల మేరకు ఈ కేసులో నిందితులు కౌంటర్లు దాఖలు చేశారు. వివేకా కుమార్తె సునీతారెడ్డి చేసిన వినతిని తిరస్కరించాలని కోరుతూ కోర్టులో నిందితులు కౌంటర్ వేశారు. సునీత దురుద్దేశంతో వ్యవహరిస్తున్నారని, తదుపరి దర్యాప్తు కోరడం వెనుక వ్యక్తిగత, రాజకీయ ఎజెండా రెండూ ఉన్నాయని నిందితులు పేర్కొన్నారు.

## పటేల్ కలలు సాకారం కోసమే సమైక్యత పరుగు: మాధవ్




మిగతా 2లో...

విజయవాడ,అక్టోబర్ 31(సందేశం టైమ్స్) : సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా విజయవాడలో ర్యాలీ నిర్వహిం చారు. ఈరోజు (శుక్రవారం) ఇందిరాగాంధీ స్టేడియం నుంచి బెంజిసర్కిల్ వరకు ర్యాలీ సాగింది. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ , ఎంపీ కేశినేని శివనాథ్ , ఇతర నాయకులు ర్యాలీలో పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## అమరావతి పనుల్లో జాప్యం వద్దు... గడువులోగా పూర్తి చేయాల్సిందే: సీఎం చంద్రబాబు

రానున్న రోజుల్లో దానిని భర్తీ చేసేలా వేగం పెంచాలని సూచించారు. కొన్ని నిర్మాణ సంస్థలు ఇంకా పూర్తిస్థాయిలో వర్క్ ఫోర్స్, మెషినరీని కేటాయించలేదని, అలాంటి సంస్థలు తమ పనితీరును వెంటనే మెరుగుపరుచుకోవాలని ఆదేశించారు. భవన నిర్మాణాలకు అవసరమైన గ్రావెల్ సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా గనుల శాఖతో సమన్వయం చేసుకోవాలని అధికారులకు సూచించారు.

రైతులకు ఇబ్బందులు రానీయొద్దు

రాజధాని కోసం భూములు ఇచ్చిన రైతులకు కేటాయించిన రిటర్నబుల్ ప్లాట్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియపై ముఖ్యమంత్రి ఆరా తీశారు. ఈ విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని మంత్రి నారాయణ, అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం ఇంకా 2,471 మంది రైతులకు ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉందని, కొన్ని సాంకేతిక, రైతుల వ్యక్తిగత కారణాల వల్ల ఇవి పెండింగ్‌లో ఉన్నాయని అధికారులు సీఎంకు వివరించారు. త్వరలోనే తాను రాజధాని రైతులతో సమావేశమవుతానని చంద్రబాబు తెలిపారు.

## ఫలించిన చర్చలు.. ఏపీలో ఎన్టీఆర్ వైద్య సేవలు మళ్లీ ప్రారంభం

ప్రైవేటు ఆసుపత్రుల యాజమాన్యాలకు మధ్య నెలకొన్న వివాదం పరిష్కారమైంది. ప్రభుత్వంతో జరిగిన చర్చలు సఫలం కావడంతో సేవలను కొనసాగించేందుకు యాజమాన్యాలు అంగీకరించాయి.గత కొంతకాలంగా తమకు రావాల్సిన బకాయిలను వెంటనే విడుదల చేయాలని ప్రైవేటు నెట్ వర్క్ స్పెషాలిటీ ఆసుపత్రులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాయి. ఈ విషయంలో ప్రభుత్వం నుంచి సానుకూల స్పందన రాకపోవడంతో ఎన్టీఆర్ వైద్య సేవలను నిలిపివేస్తున్నట్లు ప్రకటించాయి. దీంతో రాష్ట్రవ్యాప్తంగా పేద, మధ్యతరగతి రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సకాలంలో వైద్యం అందక అనేకమంది అవస్థలు పడ్డారు. ఈ నేపథ్యంలో రంగంలోకి దిగిన ప్రభుత్వం, ఆసుపత్రుల యాజమాన్యాలతో చర్చలు జరిపింది. యాజమాన్యాలు ఎదుర్కొంటున్న సమస్యలను, డిమాండ్లను సానుకూలంగా పరిష్కరిస్తామని స్పష్టమైన హామీ ఇచ్చింది. ప్రభుత్వ హామీతో సంతృప్తి చెందిన ప్రైవేటు ఆసుపత్రులు, ఎన్టీఆర్ వైద్య సేవలను పునరుద్ధరించడానికి అంగీకరించాయి. దీంతో రోగులు యథావిధిగా ఈ సేవలను వినియోగించుకునేందుకు మార్గం సుగమమైంది.

## సునీతపై వివేకా హత్య కేసు నిందితుల సంచలన ఆరోపణలు

నిందితులుగా ఉన్న ఏ5 నిందితుడు దేవిరెడ్డి శివ శంకర్ రెడ్డి, ఏ7 వైఎస్ భాస్కర్‌రెడ్డి, ఏ8 కడప ఎంపీ అవినాష్ రెడ్డి ఈ మేరకు న్యాయస్థానంలో కౌంటర్ దాఖలు చేశారు.

సునీతా రెడ్డి తనకు కావాల్సిన విధంగా దర్యాప్తు జరగాలని కోరుకుంటున్నారని.. ఇందుకు సీబీఐని పావుగా వాడుకోవాలని చూస్తున్నారని అవినాష్ అన్నారు. అలాగే సీబీఐ కూడా లొంగిపోయిందని కడప ఎంపీ.. కోర్టుకు తెలిపారు. పార్లమెంట్ సభ్యుడైన అవినాష్ రెడ్డిని నిందితుడిగా చేర్చడం ద్వారా సీబీఐ లొంగిపోయినట్లు స్పష్టంగా కనిపిస్తోందని నిందితులు కౌంటర్లో తెలిపారు. సునీతారెడ్డి నిర్దేశం మేరకు తదుపరి దర్యాప్తు చేపట్టి దస్తగిరి అప్రూవర్‌గా మారారని.. స్వేచ్ఛగా వదిలేయాలనే కుట్ర జరుగుతోందని ఆరోపించారు.

## పటేల్ కలలు సాకారం కోసమే సమైక్యత పరుగు: మాధవ్

ఈ సందర్భంగా పీవీఎన్ మాధవ్ మాట్లాడుతూ... దేశాన్ని ఒక్కటిగా చేసిన మహనీయుడు సర్దార్ పటేల్ అని కొనియాడారు. ఆయన కలలు సాకారం చేసేలా ఆయన జయంతి రోజు సమైక్యత పరుగు నిర్వహిస్తున్నామని తెలిపారు. భారత దేశ తొలి హోమ్ మినిస్టర్‌గా పనిచేసిన ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ కారణంగా భారతదేశమంతా సమైక్యంగా ఉందన్నారు. స్వేచ్ఛతో ముందుకు వెళుతున్నామని తెలిపారు. ఆయన 150వ జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా పటేల్‌ను స్మరిస్తూ కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు.

## పాండురంగ స్వామి ఉత్సవాలు.. పట్టువస్త్రాలు సమర్పించిన మంత్రి

ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంత్రి దంపతులతో పాటు ఏపీఎస్ ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు, డీసీఎంఎస్ ఛైర్మన్ బండి రామకృష్ణ తదితరులు స్వామి వారిని దర్శించుకున్నారు.

## ఆపద కాలంలో జగన్ వ్యాఖ్యలు అర్ధరహితం..

అమరావతి, అక్టోబర్ 31: రాష్ట్రంలో విధ్వంసం జరిగితే చూసి ఆనందించాలన్నదే మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పంథా అని పొన్నూరు ఎమ్మెల్యే, టీడీపీ సీనియర్ నేత ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. అతను అనుకున్న విధ్వంసం జరగలేదనే బాధ జగన్‌లో ఉందన్నారు. మొంథా తుపానును ప్రభుత్వం సమర్ధంగా ఎదుర్కోవడం చూసి జగన్ ఓర్వలేకపోతున్నారని మండిపడ్డారు. ఆపద సమయంలో ప్రభుత్వానికి- ప్రజలకు మధ్య వారధిగా ఉండాల్సిన జగన్ చేసే వ్యాఖ్యలు అర్ధరహితమన్నారు. జగన్ చేసే వ్యాఖ్యలు రాజకీయ లబ్ధి కోసమే అని ఆరోపించారు. బెంగుళూరు ప్యాలెస్‌లో కూర్చుని జగన్ చేసే వ్యాఖ్యలు ఎవరూ నమ్మరని తెలిపారు.

# సంగారెడ్డి జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో "రన్ ఫర్ యూనిటీ

## రన్" ప్రారంభించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపీఎస్




సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 31అక్టోబర్: రాష్ట్రీయ ఏకతా దివస్ సందర్భంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి 150వ జయంతిని పురస్కరించుకొని సంగారెడ్డి జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో "రన్ ఫర్ యూనిటీ %- 2ఖ% రన్'' కార్యక్రమం ఈ రోజు ఘనంగా నిర్వహించారు. ఈ రన్‌ను జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపీఎస్, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ సంయుక్తంగా ప్రారంభించారు. కలెక్టరేట్ ప్రాంగణం నుండి ఐబీ వరకు నిర్వహించిన ఈ రన్‌లో విద్యార్థులు, పోలీస్ సిబ్బంది, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపీఎస్ మాట్లాడుతూ౦ సర్దార్ వల్లభాయ్ పటేల్ గారు భారత ఐక్యతకు ప్రతీక అన్నారు. ఆయన కృషి ఫలితంగా వందలాది సంస్థానాలు భారతదేశంలో విలీనం కావడం జరిగిందని గుర్తుచేశారు. సర్దార్ పటేల్ గారి స్ఫూర్తితో ప్రతి పౌరుడు దేశ సమైక్యతకు కట్టుబడి సేవ చేయాలని పిలుపునిచ్చారు.

అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ౦ ఉక్కు మనిషిగా పేరుగాంచిన సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి నాయకత్వం దేశ చరిత్రలో చిరస్మరణీయమని అన్నారు. ఆయన స్మారకార్థం గుజరాత్ రాష్ట్రంలోని నర్మదా నదిపై ప్రపంచంలోనే ఎత్తైన 182 మీటర్ల "స్టాచ్యూ ఆఫ్ యూనిటీ'' విగ్రహం నిర్మించబడిందని తెలిపారు. ఈ రన్ ఫర్ యూనిటీ కార్యక్రమంలో



అదనపు ఎస్పీ రఘునందన్ రావ్, డిఎస్పీ సత్యయ్య గౌడ్, ఎఆర్ డిఎస్పీ నరేందర్, ఇన్స్పెక్టర్ రమేష్ (డీసీఆర్బీ), ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ (ఎస్.బి), ఆర్.ఐలు రామారావ్, రాజశేఖర్, డానియోల్ తదితరులు పాల్గొన్నారు. సంగారెడ్డి పట్టణంలోని వివిధ విద్యాసంస్థల విద్యార్థులు, సంఘాల ప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజలు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## రాయికోడ్‌లో ఏకతా దివస్ సందర్భంగా "రన్ ఫర్ యూనిటీ - 2K రన్" ఘనంగా



సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 31అక్టోబర్: సంగారెడ్డి జిల్లా రాయికోడ్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జాతీయ ఏకతా దివస్ సందర్భంగా శుక్రవారం "రన్ ఫర్ యూనిటీ %- 2 రన్" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని జాతీయ ఐక్యత, ఏకతా ప్రాధాన్యతను చాటుతూ రాయికోడ్ ప్రధాన రోడ్డు మార్గంలో ఈ రన్ చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని రాయికోడ్ ఎస్సై చైతన్య కిరణ్, ఎంపీడీఓ షరీఫ్ లు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ౦ సర్దార్ వల్లభాయ్ పటేల్ గారు భారత దేశ ఐక్యతకు పునాది వేసిన మహనీయుడని, ఆయన స్ఫూర్తితో యువత దేశ సమైక్యతకు కట్టుబడి సేవ చేయాలని



పిలుపునిచ్చారు. ఈ 2 రన్‌లో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, పోలీస్ సిబ్బంది, వ్యాయామ ఉపాధ్యాయులు, మండలంలోని యువకులు, విద్యార్థులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కల్లుగీత కార్మిక సంఘం సంగారెడ్డి జిల్లా 3వ మహాసభలను జయప్రదం చేయండి

### జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్



సందేశం టైమ్స్ :సంగారెడ్డిజిల్లా ప్రతినిధి అక్టోబర్ 31:సంగారెడ్డి పట్టణంలోని ప్రజాసంఘాల కార్యాలయంలో ఈ రోజు కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కమిటీ సమావేశం ఆశన్న గౌడ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్ మాట్లాడుతూ, కల్లుగీత కార్మిక సంఘం సంగారెడ్డి జిల్లా మూడో మహాసభలను నవంబర్ 16వ తేదీన సంగారెడ్డి పట్టణంలో ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఈ మహాసభలకు రాష్ట్ర నాయకులు, గౌడ ప్రజా ప్రతినిధులు, మేధావులు హాజరుకానున్నారని చెప్పారు. మహాసభల్లో కల్లుగీత వృత్తి రక్షణ, కార్మికుల ఉపాధి, గౌడ కులస్తుల సంక్షేమం వంటి అంశాలపై విశదంగా చర్చించి, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు కోసం భవిష్యత్ ఉద్యమ ప్రణాళికను రూపొందించనున్నట్లు తెలిపారు. మహాసభల సందర్భంగా సంగారెడ్డి పట్టణంలో భారీ ప్రదర్శన కూడా నిర్వహించనున్నట్లు రమేష్ గౌడ్ ప్రకటించారు. "ఇంటికో మనిషి – ఊరుకో బండి – సంగారెడ్డికి రావాలి" అంటూ జిల్లాలోని గౌడ సోదరులు, కల్లుగీత కార్మికులు, సొసైటీల అధ్యక్షులు, సభ్యులు అందరూ మహాసభలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జంగన్న గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు అంజ గౌడ్, జిల్లా కమిటీ సభ్యులు శ్రీనివాస్ గౌడ్, కృష్ణ గౌడ్, రామా గౌడ్, భూమా గౌడ్, యాద గౌడ్, వెంకటేశం గౌడ్, సత్యనారాయణ గౌడ్, చేన్న గౌడ్, నవీన్ గౌడ్, రవి గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## మేడికుంద గ్రామంలో పశువులకు గాలి కుంటు వ్యాది టీకాలు.




సందేశం టైమ్స్ :సంగారెడ్డి టౌన్ ప్రతినిధి (అక్టోబర్ 31):సంగారెడ్డి జిల్లా ఆందోల్ నియోజకవర్గం లోని వట్టిపల్లి మండల పరిధిలో మేడుకుంద గ్రామంలో గాలికుంటు వ్యాది సోకాకుండా , పశువులు ఆరోగ్యాంగా ఉండేందుకు ప్రభుత్వము " ఉచిత గాలికుంటూ వ్యాది వ్యాక్సీనేషన్ " అనే కార్యక్రమాన్ని చేపట్టింది. డాక్టర్ ఆదిత్యవర్మ ఏ. డి , దివ్య వి. ఏ. ఎస్ మరియు జయరాం ఆఫీస్ శభార్డినేట్ వచ్చేసి టీకాలు ఇవ్వడం జరిగింది. వైద్యులకు రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

## బ్యాంకు లోన్ ఒత్తిడితో
# యువకుడు ఆత్మహత్య



సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 31అక్టోబర్ : పటాన్చెరు : బ్యాంకు లోన్ ఈఎంఐలు చెల్లించలేక, బ్యాంకు నుంచి వస్తున్న ఒత్తిడిని తట్టుకోలేక ఓ యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డ విషాద సంఘటన గురువారం చిట్కుల్ గ్రామంలో చోటుచేసుకుంది.పటాన్చెరు సీఐ వినాయక్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ు చిట్కుల్ గ్రామానికి చెందిన మంగలి సాయికృష్ణ (26) తండ్రి లక్ష్మయ్య స్థానికంగా బార్బర్ షాపు నడుపుతూ జీవనం సాగిస్తున్నారు. సాయికృష్ణ గత సంవత్సరం తన తల్లి లలిత పేరుతో ఐసీఐసీఐ బ్యాంకు నుండి ?13 లక్షల రుణం తీసుకున్నాడు. మొదట నెలనెలా ఈఎంఐలు చెల్లిస్తూ వచ్చాడు. అయితే ఆర్థిక ఇబ్బందులు తలెత్తడంతో గత రెండు నెలలుగా ఈఎంఐలు చెల్లించలేకపోయాడు.దీంతో షూరిటీగా ఉన్న సాయికృష్ణకు బ్యాంకు అధికారులు, రికవరీ ఏజెంట్లు పలుమార్లు ఫోన్ చేసి రుణం చెల్లించాలని ఒత్తిడి తెచ్చినట్లు సమాచారం. ఈ ఒత్తిడిని భరించలేక గురువారం ఉదయం 10 గంటల సమయంలో తన షాపు నుండి ఇంటికి వెళ్లి ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు.ఇంటికి వెళ్ళిన కుమారుడు తిరిగి రాకపోవడంతో తండ్రి లక్ష్మయ్య ఫోన్ చేసినా స్పందన రాకపోవడంతో ఇంటికి వెళ్లి చూసేసరికి కొడుకు మృతదేహం కనిపించడంతో మన్నేలు మునిగిపోయాడు.బ్యాంకు నుంచి వచ్చిన ఒత్తిడుల కారణంగానే తన కుమారుడు ప్రాణాలు తీసుకున్నాడని తండ్రి ఆరోపించారు. లక్ష్మయ్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

## సూర్యాపేట జిల్లా కలెక్టర్ ఆదేశాలు:
# తేమశాతం వచ్చిన వెంటనే ధాన్యం కొనుగోలు చేయాలి



సూర్యాపేట, అక్టోబర్ 31 (సందేశం టైమ్స్):సరైన తేమశాతం (17%) వచ్చిన ధాన్యాన్ని ఆలస్యం చేయకుండా వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు తరలించాల్సిందిగా జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇన్చార్జీలను ఆదేశించారు.శుక్రవారం ఆయన సూర్యాపేట జిల్లా చివ్వేముల మండలంలోని ఐలాపురం మరియు సూర్య తండా గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.మొంథా తుఫాన్ కారణంగా రైతుల ధాన్యం తడిసిపోయి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ఇప్పుడు వర్షాలు ఆగిన కారణంగా ఎండల్లో ధాన్యాన్ని ఆరబెట్టి 17 శాతం తేమ వచ్చిన వెంటనే కొనుగోలు చేయాలని ఆయన సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం పంపిన టార్పాలిన్లు రైతులకు అందజేయాలని ఆదేశించారు.తనిఖీ సందర్భంగా కలెక్టర్ ప్యాడీ క్లీనర్లు ఎక్కడున్నాయో, ఎన్ని టార్పాలిన్లు పంపించారో అడిగి తెలుసుకున్నారు. రోడ్డుపై ఆరబోసిన ధాన్యం తేమశాతం తేమ కొలిచే యంత్రంతో పరిశీలించారు.రైతులతో మాట్లాడిన కలెక్టర్ ు ఎకరాకు ఎంత ధాన్యం వస్తుందో, కోతకోయడానికి ఎంత సమయం పడుతుందో తెలుసుకున్నారు. ఐలాపురం కొనుగోలు కేంద్రం నుండి శనివారం కనీసం ఒక లారీ ధాన్యాన్ని మిల్లులకు పంపేలా చర్యలు తీసుకోవాలని సెంటర్ ఇన్చార్జిని ఆదేశించారు.అలాగే సెంటర్ మిల్ ట్యాగింగ్‌ను ఆన్లైన్ ట్యాబ్ ద్వారా పరిశీలించి, హమాలీల వివరాలు కూడా అడిగి



తెలుసుకున్నారు. మిల్లుల ట్యాగింగ్‌పై పౌరసరఫరాల జిల్లా అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు.సూర్య తండా కేంద్రంలో కూడా ధాన్యం ఆరైవల్ రిజిస్టర్‌ను పరిశీలించి, ధాన్యం తేమశాతం తనిఖీ చేశారు. వెంటనే మిల్లులకు తరలించేలా ఆదేశాలు ఇచ్చారు. రిజిస్టర్లు, లెక్కలు సరిగ్గా రాయాలని సెంటర్ ఇన్చార్జీలను హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ చంద్రశేఖర్, ఎంపీడీవో సంతోష్ కుమార్, ఏపిఎం వెంకయ్య, మండల వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు, కొనుగోలు కేంద్రం ఇన్చార్జీలు శ్రీనివాసులు, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన
# మంత్రి దామోదర్ రాజనర్సింహా



సందేశం టైమ్స్ : నారాయణఖేడ్ నియోజకవర్గం ఇంచార్జి అక్టోబర్ 31: పత్తి రైతుల ప్రయోజనాలను కాపాడాలని అధికారులను కోరారు .రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం మేలసంగం లోని కాటన్ మిల్ లో కార్పొరేషన్ అఫ్ ఇండియా అద్వర్యం లో పత్తి కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య తో కలసి ప్రారంభించారు . ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహా మాట్లాడుతూ .. పత్తి రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని ఆధ్వర్యం లో పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించామన్నారు . రైతులకు కనీస మద్దతు ధర ను కల్పించాలని అధికారులను మంత్రి కోరారు. దళారులను నమ్మవద్దని రైతులకు విజ్ఞప్తి చేశారు. ఈ కొనుగోలు కేంద్రం ద్వారా సదాశివ పేట , రాయికోడ్ , నారాయణ ఖేడ్ , జోగిపేట , వాట్పల్లి మండలాల పత్తి రైతులకు ప్రయోజనం కలుగుతుందన్నారు. పత్తి రైతులు కనీస మద్దతు ధర కోసం 'కపాస్ కిసాన్ 'మొబైల్ యాప్ ను డౌన్ లోన్ చేసుకోవాలని అధికారులు కోరారు.

## స్ఫూర్తి వెలుగు మండల సమైక్యలో
# సీనియర్ సి ఆర్ పి శిక్షణ కార్యక్రమం




సందేశం టైమ్స్ :సంగారెడ్డి నియోజకవర్గప్రతినిధి అక్టోబర్ 31:స్ఫూర్తి వెలుగు మండల సమైక్య ఆధ్వర్యంలో సీనియర్ సి ఆర్ పి శిక్షణ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశంలో చిన్న సంఘ సభ్యులు తప్పనిసరిగా హాజరయ్యారు. గ్రామ సంఘ అధ్యక్షులు తమ విధులు, బాధ్యతలపై సీనియర్ సి ఆర్ పీలు సమగ్రంగా వివరించారు.ఈ కార్యక్రమానికి డి.ఆర్.డి.ఓ జ్యోతి మేడం ప్రధాన అతిథిగా హాజరై, ప్రతి గ్రామ సంఘం అధ్యక్షురాలు తమ విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలని సూచించారు. అజెండా అంశాలపై సమగ్రంగా చర్చ జరిగింది.ఆమె మాట్లాడుతూ, బ్యాంకు లింకేజీ 100% ఉండాలి, ఎన్‌పిఏ (%చీూా%) లు లేకుండా చూడాలి, పాత సీఐఎఫ్ (%ూశ్రీస జ×ఖీ%) మొత్తాలను తప్పనిసరిగా వసూలు చేయాలని, అలాగే "శ్రీనిధి మన బ్యాంక్ కాబట్టి అర్హులైన ప్రతి సభ్యురాలికి లోన్ అందేలా చర్యలు తీసుకోవాలి" అని తెలిపారు. ఈ విషయాన్ని ఏపీఎం భాగయ్య సమీక్షించారు.ఈ కార్యక్రమంలో మమత, అమృత, మాలతీ (సీనియర్ సి ఆర్ పీలు), ఎస్.ఏర్ రాణి, అమృత, మీటప్ప, తుకమ్మ (సీసీలు), మమత బెనర్జీ, సంగీత సంజనా (ఓబీలు), వేణు (ఆపరేటర్), సుధాకర్ రెడ్డి (అకౌంటెంట్) తదితరులు పాల్గొన్నారు.

## డిసి ఎం ఎస్ ఆధ్వర్యంలో
# వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం.





సందేశం టైమ్స్ :సంగారెడ్డి నియోజకవర్గ ప్రతినిధి అందోల్ అక్టోబర్ 31 : అందోల్ మండల్ బ్రాహ్మణపల్లి , తలేల్మ గ్రామలలో వరి కొనుగోలు కేంద్రాన్ని వ్యవసాయం మార్కెట్ కమిటీ చైర్మన్ మక్త జగన్మోహన్ రెడ్డి ప్రారంభించాడు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండించిన వారి ధాన్యాన్ని ప్రస్తుతం ఏర్పాటు చేసినా కొనుగోలు కేంద్రాలనే విక్రయించి మద్దతు ధర బోనస్ పొందాలని రైతులు దళారులకు ధాన్యం విక్రయించి నష్టపోవద్దని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మక్త జగన్మోహన్ రెడ్డి, డాకుర్ మాజీ సర్పంచ్ పూజా రమేష్ గౌడ్,అక్సన్పల్లి పిఏసి ఎస్ చైర్మన్ నరేందర్ రెడ్డి, అక్సన్పల్లి మాజీ సర్పంచ్ అశోక్, మరియు కాంగ్రెస్ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బహిరందిబ్బ గ్రామ యువకుల రక్తదానంతో
# మానవత్వం మెరుపు



సందేశం టైమ్స్ : నారాయణఖేడ్నియోజకవర్గ ప్రతినిధి అక్టోబర్ 31: శంకరంపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గవర్నమెంట్ జనరల్ బ్లడ్ సెంటర్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి సి.ఐ. రేణుక, శంకరంపేట్ ఎస్.ఐ. ప్రవీణ్ రెడ్డి, అల్లాదుర్గం ఎస్.ఐ. శంకర్ సమక్షములో శిబిరం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా బహిరందిబ్బ గ్రామానికి చెందిన యువకులు ప్రవీణ్, నవీన్, మానేప్ప ఉత్సాహంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారు. రక్తదాతలకు సర్టిఫికెట్లు ఎస్.ఐ. ప్రవీణ్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ సి.ఐ. రేణుక మేడం అన్నారు: "రక్తదానం చేయడం ద్వారా మనం ఎవరి ప్రాణాన్నైనా కాపాడగలము. ప్రతి యువకుడు ఇలాంటి సేవా కార్యక్రమాలలో పాల్గొనాలి."రక్తదాన శిబిరం విజయవంతంగా ముగిసింది. స్థానిక ప్రజలు యువకుల సేవాభావాన్ని ప్రశంసించారు.

## రన్ ఫర్ యూనిట్ 2కె రన్ పాల్గొన్న
# జోగిపేట సిఐ అనిల్ కుమార్, ఎస్సై పాండు.







సందేశం టైమ్స్:అందోల్ నియోజకవర్గ ప్రతినిధి 31అక్టోబర్ సంగారెడ్డి జిల్లా అందోల్

భారతదేశ ఐక్యతకు ప్రతీక, ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా నిర్వహించిన రాష్ట్రీయ ఏకతా దివాసులో భాగంగా జోగిపేట పరిధిలో పోలీస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో జరిగిన 2కే రన్ ఫర్ యూనిటీలో ఈరోజు ఉదయం జోగిపేట సీఐ అనిల్ కుమార్ ఎస్సై పాండు పాల్గొన్నారు. దేశ ఐక్యతకు బలమైన పునాది వేసిన మహా నాయకుడు సర్దార్ పటేల్ జీవితం ప్రతి ఒక్కరికి ప్రేరణ. ఆయన దురదృష్టం, ధైర్యం, దేశభక్తి ఈ తరం నేర్చుకోవాల్సిన విలువలు అని సీఐ అనిల్ కుమార్ అన్నారు. ఐక్యతలోనే శక్తి పటేల్ ఆత్మస్ఫూర్తి మనలో ఎప్పటికీ నిండుగా ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జోగిపేట సిఐ అనిల్ కుమార్, జోగిపేట ఎస్సై పాండు, పోలీస్ సిబ్బంది, ఆత్మ కమిటీ డైరెక్టర్ ఖలేద్, తదితరులు పాల్గొన్నారు.

# జేఎన్టీయూ కళాశాల విద్యార్థి మృతి పట్ల సమగ్ర విచారణ జరిపించాలి.

## ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎర్రోళ్ల మహేష్ .







చౌటాకుర్ అక్టోబర్ 31(సిరి న్యూస్): అందోల్ నియోజవర్గంలోని సుల్తాన్పూర్ జేఎన్టీయూ కళాశాలలో జరిగిన ఘటన చాలా బాధాకరమైన విషమని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎర్ర మహేష్ అన్నారు.ఒక విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడని అంటున్నారు తప్ప బలమైన కారణం లేకుండా విద్యార్థి ఎలా ఆత్మహత్య చేసుకుంటాడు. విద్యార్థి మృతి పట్ల సమగ్ర విచారణ జరిపి విద్యార్థి మృతికి కారణమైన వ్యక్తులను చట్టపరమైన చర్యలు తీసుకొని శిక్షించాలని ఎస్ఎఫ్ఐ గా డిమాండ్ చేశాడు. ఒక గదిలో ఉరివేసుకున్న పరిస్థితి ఎందుకు వచ్చింది అంటే ఆ విద్యార్థికి ఏమైనా వేధింపుల వల్ల ఉరేసుకోవడం జరిగిందా లేదా ఇతర కారణాలు ఏమైనా ఉంటే తక్షణమే అబ్బాయి ఫోన్ కాల్ లిస్ట్ ద్వారా నిందితులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం లేనియెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నామని మహేష్ అన్నాడు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి టీ, అర్జున్,బి ,శ్రీనివాస్ ఎస్ఎఫ్ఐ నాయకులు శంకర అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# పప్పుశనగ పంపిణీ చేయాలి



పుట్లూరు, అక్టోబరు 31(సందేశం టైమ్స్): పప్పుశనగ విత్తనాలను సబ్సిడీపై పంపిణీ చేయాలని వైసీపీ నాయకులు స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. ఆ పార్టీ సమన్వయకర్త సాకే శైలజానాథ్ మాట్లాడుతూ.. రైతులకు సకాలంలో సబ్సిడీ పప్పుశనగ ఇవ్వకుండా కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందన్నారు. అదును దాటాక ఇచ్చినా ఫలితం ఉండదన్నారు. యూరియా, పంటలకు మద్ధతుధర ఇవ్వకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. అనంతరం వినతిపత్రాన్ని డిప్యూటి తహసీల్దార్ మహబూబ్‌బాషాకు అందించారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు సత్యనారాయణరెడ్డి, కన్వీనర్ మహేశ్వర్‌రెడ్డి, నాగేశ్వరరావు, రమణయాదవ్, సర్పంచు మహేశ్వర్‌రెడ్డి, రాంమోహాన పాల్గొన్నారు.

# ఆ కాలనీలను మున్సిపాలిటీలో చేర్చాలి



ధర్మవరం, అక్టోబరు 31(సందేశం టైమ్స్): పట్టణ సమీపంలోని పోతుల నాగేపల్లి, కుణుతూరు, రేగాటిపల్లి కాలనీలను మున్సిపాలిటీలోకి చేర్చాలం టూ కౌన్సిలర్లు మూకమ్మడిగా అధికారులను డిమాండ్‌చేశారు. సమావేశం ప్రారంభకానికి ముందే సమావేశపు హాల్‌లో ఉన్న కమిషనర్, అధికారుల ను చైర్‌పర్సన కాచర్ల లక్ష్మి, కౌన్సిలర్లు చైర్‌పర్సన చాంబర్‌లోకి పిలిపించు కున్నారు. పోతుల నాగేపల్లి, కుణుతూరు, రేగాటిపల్లి కాలనీలను మున్సి పాలిటీలోకి చేర్చేలా అజెండాలో ఎందుకు పొందుపరచలేదని ఇనచార్జ్ కమిషనర్ సాయికృష్ణను డిమాండ్‌చేశారు. అయితే టౌనప్లానింగ్ అధికారి ఆఫీసు పనిమీదే నాలుగురోజులు బయటకు వెళ్లారని, తాను ఇనచార్జ్ కమిషనర్‌గా చార్జ్ తీసుకుని నెలరోజులైందని కమిషనర్ తెలిపారు. ఆమె వచ్చాక ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటుచేసి చర్చిస్తామని ఆయన సమాధా నం చెప్పడంతో కొద్దిసేపు కౌన్సిలర్లు, కమిషనర్ మధ్య వాగ్వాదాలు జరిగాయి. అనంతరం కమిషనర్, అధికారులు కౌన్సిల్ హాల్‌కు వెళ్లారు. పది నిమిషాల తరువాత కౌన్సిలర్లు సమావేశ హాల్‌లోకి వచ్చారు. అజెం డాలోని అంశాలను మొదలు పెట్టగానే కౌన్సిలర్లు చందమూరి నారాయ ణరెడ్డి, సాయికుమార్ పైకిలేచి ముందుగా కౌన్సిలర్ల డిమాండ్‌ను అజెం డాలో ఎందుకు చేర్చలేదని చర్చకు దిగారు.

# రహదారులు ఛిద్రం

**తుఫాన్ ప్రభావంతో కురిసిన భారీవర్షాలకు దెబ్బతిన్న రోడ్లు**

**మద్దిలపాలెం నుంచి హనుమంతవాక వరకూ రోడ్డుపై లేచిపోయిన తారు**

**జగదాంబ జంక్షన్, రైల్వేస్టేషన్ పరిసరాల రోడ్లు మరింత అధ్వానం**

**జీవీఎంసీ పరిధిలో పది కిలోమీటర్ల మేర రహదారులు దెబ్బతిన్నట్టు అధికారుల గుర్తింపు**

**మరమ్మతుకు రూ.7.12 కోట్లు ఖర్చు అవుతుందని అంచనా**




(విశాఖపట్నం– అక్టోబరు 31(సందేశం టైమ్స్):మొంథా తుఫాన్ ప్రభావంతో కురిసిన వర్షాలకు నగరంలో రహదారులు దెబ్బతిన్నాయి. చాలాచోట్ల పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. జాతీయ రహదారిపై ఇటీవల వేసిన లేయర్ అక్కడక్కడా లేచిపోయింది. పాడైపోయిన రహదారులపై రాకపోకలు సాగించడానికి వాహనచోదకులకు ఇబ్బంది పడుతున్నారు.తుఫాన్ నగరంపై తీవ్ర ప్రభావం చూపించింది. నాలుగైదు రోజులపాటు వర్షాలు కురవడంతో పలుచోట్ల రహదారులపై నీరు నిలిచిపోయింది. డ్రైనేజీల సామర్థ్యానికి మించి వరద నీరు పోటెత్తడంతో లోతట్టు ప్రాంతాల్లోని రోడ్లు చెరువులను తలపించాయి. రోజుల తరబడి నీరు నిల్వ ఉండడంతో రోడ్లు బాగా నానిపోయాయి. తారు,పిక్క మధ్య ఉన్న గ్యాప్‌ల ద్వారా నీరు కిందకు చేరింది. అదే సమయంలో వాహనాల రాకపోకలు కొనసాగడంతో తారు పిక్క పైకిలేచిపోయింది. జాతీయ రహదారిపై హనుమంతవాక జంక్షన్ నుంచి మద్దిలపాలెం వరకూ ఇటీవల కొత్తగా వేసిన లేయర్ కూడా పలుచోట్ల కొట్టుకుపోయింది. ద్వారకా బస్ కాంప్లెక్స్ వద్ద రోడ్డుపై భారీ గుంతలు ఏర్పడ్డాయి. అలాగే ఎల్ఐసీ బిల్డింగ్ నుంచి అంబేడ్కర్ సర్కిల్ మీదుగా రైల్వేస్టేషన్‌కు వెళ్లే రోడ్డు, జగదాంబ జంక్షన్ నుంచి సీపీ కార్యాలయం మీదుగా డాల్ఫిన్ జంక్షన్‌కు వెళ్లే రోడ్లలో అడుగుకొకగొయ్యి ఏర్పడింది. జీవీఎంసీ పరిధిలో మొంథా తుఫాన్ వల్ల దాదాపు పది కిలోమీటర్లు పొడవున రహదారులు దెబ్బతిన్నట్టు అధికారులు గుర్తించారు. వాటి మరమ్మతుకు సుమారు రూ. 7.12 కోట్లు ఖర్చవుతుందని అంచనా వేస్తూ ప్రభుత్వానికి నివేదిక పంపించారు.

# రోడ్ల మరమ్మతులలో నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలి

## కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



సూర్యాపేట, అక్టోబర్ 31 (సందేశం టైమ్స్): జిల్లాలో జరుగుతున్న రోడ్ల మరమ్మతు పనుల్లో నాణ్యతకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు.

సూర్యాపేట%–%దంతాలపల్లి రహదారిలో సూర్యాపేట పట్టణ పరిధిలోని కుడకుడ వద్ద గుంటలు ఏర్పడటంతో వాహన రాకపోకలకు అంతరాయం కలుగుతుందనే ఫిర్యాదులు అందిన నేపథ్యంలో కలెక్టర్ గురువారం ఆర్ అండ్ బి శాఖ అధికారులను తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

దీననుసరించి శుక్రవారం ఉదయం నుండి మరమ్మత్తు పనులు ప్రారంభమయ్యాయి. కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ స్వయంగా రహదారిని పరిశీలించి, పనుల నాణ్యతను పరిశీలించారు. పనులు స్థిరంగా, నాణ్యతతో చేయాలని ఆయన అధికారులకు సూచించారు. జిల్లా ప్రజలకు సౌకర్యవంతమైన రహదారులు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని కలెక్టర్ పేర్కొన్నారు.

# పరిశుభ్రత పట్టని కార్యాలయాలు



నల్లమాడ, అక్టోబరు 31(సందేశం టైమ్స్): స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ఆవరణం అపరిశుభ్రతకు నిలయంగా మారింది. మండల స్థాయి కార్యాలయాలన్నీ ఈ ఆవరణంలోనే ఉన్నాయి. దీంతో అన్ని శాఖల అ?ధికారులు ఇక్కడికి రోజూ వచ్చి పోతుంటారు. అదేవిధంగా ప్రతి నెలా మూడో వారం ఉద్యోగులందరూ. కార్యాలయాల పరిసరాలతో పాటు, గ్రామాలలో స్వచ్ఛాంధ్ర – స్వచ్ఛ భారత కార్యక్రమాన్ని చేపట్టి, పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాల్సి ఉంది. అయితే వారి కార్యాలయాల చుట్టూ ముళ్లకంపలు, పిచ్చిమొక్కలు ఏపుగా పెరిగి, అందులో నడవడా నికి కూడా ఇబ్బందికరంగా ఉంది. ఏ అధికారి పట్టించుకున్న పాపాన పోలేదు. అయితే తరచూ ఎక్కడో ఒక చోట స్వచ్ఛాంధ్ర – స్వచ్ఛభారత కార్యక్రమాలు నిర్వహించినట్లు చెప్పే అధికారులు తమ కార్యాలయాల వద్ద పరిస్థితిని ముందు చక్కదిద్దితే ఆదర్శంగా ఉంటుంది కదా అని ప్రజలు మాట్లాడుకుంటున్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ఆవర ణంలోనే ఎమ్మార్వో, హౌసింగ్, ఉపాధి హామీ, రైతు సేవా కేంద్రం, వెలుగు, వ్యవసాయం కార్యాలయాలు, రెండు గ్రామ సచివాలయాలు ఉన్నాయి. ఈ కార్యాలయాల వెనుక భాగంలో పిచ్చిమొక్కలు ఏపుగా పెరిగి అడవిని తలపిస్తున్నాయి. అందులో పగటి పూటే పాములు తిరుగుతుండడం అధికారులే చాలా సార్లు చూశారు. కానీ ఆ పిచ్చి మొక్కలను తొలగించే ప్రయత్నం ఎవరూ చేయలేదు. ఎంపీడీఓ కార్యాలయం చుట్టూ ఏపుగా పెరిగిన పిచ్చిమొక్కలను తొలగించే ప్రయత్నం చేయకపోవడం శోచనీయమని ప్రజలంటున్నారు. చీకటి పడ్డాక ఆ ఆవరణంలోకి వెళ్లాలంటే ప్రజలు భయపడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అ?ధికారు లు స్పందించి ఆవరణను శుభ్రంగా ఉంచుకోవాలని కోరుతున్నారు.

# పాముల బెడద



**అపరిశుభ్రంగా పాత పోలీస్ కార్టర్స్ ప్రాంతం**

**భయాందోళనలో సమీప ప్రాంత నివాసులు**

తనకల్లు, అక్టోబరు 31(సందేశం టైమ్స్): మండలకేంద్రంలో పాడుబడిన పోలీస్ క్వార్టర్స్ ప్రాంతంలో ముళ్లకంపలు, పిచ్చికంపలు పెరిగి పోవడంతో చుట్టుపక్కల కాపురాలున్న ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అక్కడి నుంచి ప్రతిరోజు పాములు బయటకు వస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాత్రిపూట ఇళ్లకు వాకిళ్లు వేసుకొని, బయటకు రాలేని పరిస్థితి ఏర్పడిందని, ఎవరితో చెప్పుకోవాలని వాపోతున్నారు. మండల కేంద్రమైన తనకల్లులో బ్రిటిష్ పాలనా కాలంలో పోలీస్ స్టేషన ఏర్పాటు చేశారు. అప్పట్లో పోలీసుల నివాసం కోసం క్వార్టర్స్ నిర్మించారు. కాల క్రమేణా అవి పాడుపడిపోయాయి. అనంతరం పోలీసుల కోసం స్టేషన ఆవరణలోనే నూతనంగా క్వార్టర్స్ నియమించారు. ప్రస్తుతం అవి కూడా కూలిపోయే దశలో ఉన్నాయి. అంతేగాకుండా పాడుబడిన పోలీసుల క్వార్టర్స్ చుట్టూ చెట్లు, పిచ్చి మొక్కలు పెరిగిపోయాయి.పాత క్వా ర్టర్స్‌కు ఉన్న రాళ్ల గోడలు కూడా కూలిపోయాయి. దీంతో ఆ ప్రాం తం పాములకు నిలయంగా మారింది. దీంతో పోలీస్ స్టేషన పాత క్వార్టర్స్ చుట్టూ కాపురాలు ఉన్న వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. చుట్టపక్కల కాపురాలు ఉ న్న వారు కొంతకాలం క్రితం వరకు పోలీస్ స్టేషన ఆవరణం నుంచి మెయిన రోడ్డు లోకి నడి చివెళ్లే వాళ్లు. కానీ కొద్దికాలంగా పోలీసులు ఆ ఆవరణం చుట్టూ ముళ్లకంపలు ఏర్పాటు చేయడంతో.. పోలీసు స్టేషన ఆవరణంలోకి ఎవరూ అడుగుపెట్టే పరిస్థితి లేకుండా పోయింది. దీంతో ఆ ప్రాం తమంతా పిచ్చి మొక్కలు పెరిగిపోయాయి. కూలిపోయిన గోడలు, పెరిగిపోయిన పిచ్చి మొక్కలతో ఆ ప్రాంతం పాములకు నిలయంగా మారిం దని చట్టుపక్కల కాపురాలు ఉన్న వారు అంటున్నారు. ప్రతిరోజు ఎవరికో ఒకరికి వివిధ రకాల పాములు కనిపిస్తున్నాయని వారు భయాం దోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పోలీసు ఉన్నతాధి కారులు, ప్రజాప్రతినిదులు స్పందించి పాడుబడిన పోలీస్ క్వార్టర్స్‌ను తొలగించి చుట్టూ ప్రహరీ నిర్మించాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

# మహిళల్లో పెరుగుతున్న బీపీ, షుగర్



అక్టోబరు 31(సందేశం టైమ్స్)::అనారోగ్యం బారినపడుతున్న మహిళల సంఖ్య పెరుగుతోంది. పనిభారం, ఆర్థిక, ఇతర సమస్యల కారణంగా మహిళలు తీవ్ర ఒత్తిడికి గురై అనారోగ్యం పాలవుతున్నారు. తాజాగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహించిన స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్‌లో భాగంగా ప్రత్యేకంగా నిర్వహించిన వైద్య శిబిరాల్లో ఈ విషయాన్ని గుర్తించారు. వైద్య శిబిరాలకు వచ్చిన మహిళల్లో ఎక్కువ మంది బీపీ, షుగర్ వంటి సమస్యలతో బాధపడుతున్నట్టు తేలింది.గత నెల 17 నుంచి ఈ నెల రెండో తేదీ వరకు జిల్లాలోని 66 అర్బన్ హెల్త్ సెంటర్లు, ఎనిమిది ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, విలేజ్ హెల్త్ క్లినిక్‌లు కలిపి 139 చోట్ల ఆరోగ్య శిబిరాలను ఏర్పాటుచేశాయి. వీటికి 33,913 మంది మహిళలు హాజరయ్యారు. అందులో 13,902 మంది బీపీ పరీక్ష చేయించుకోగా, 10,281 మంది హైబీపీతో బాధపడుతున్నట్టు తేలింది. అలాగే 14,700 మందికి పరీక్ష చేయగా, 10,018 మందికి షుగర్ ఉన్నట్టు నిర్ధారించారు. వారికి ఇప్పటివరకూ షుగర్ ఉ న్నట్టు తెలియకపోవడం గమనార్హం. అలాగే 18,046 మందికి యాంటీనేటల్ చెకప్ (గర్భం దాల్చినప్పటి నుంచి ప్రసవానికి ముందు వరకూ చేసే పరీక్షలు), 8,446 మందికి హిమోగ్లోబిన్, 3,069 మందికి సర్వైకల్ క్యాన్సర్, 5,218 మందికి నోటి క్యాన్సర్, 7,161 మందికి రొమ్ము క్యాన్సర్ పరీక్షలు నిర్వహించారు. మరో 181 మందికి సికిల్‌సెల్ ఎనీమియా పరీక్షలను నిర్వహించారు. కొంతమంది మహిళలకు మరిన్ని పరీక్షలు చేయాల్సి ఉందని, ఆ తరువాత వైద్య సేవలను అందిస్తామని అధికారులు వెల్లడించారు.



## తాగునీటి వనరులపై దృష్టి

విజయనగరం, అక్టోబరు 31(సందేశం టైమ్స్): మొంథా తుఫాన్ నేపథ్యంలో రోగాలు ప్రబలకుండా జిల్లా వ్యాప్తంగా రక్షిత తాగునీటి పథకాల ట్యాంకులను శుభ్రపరచాలని మంత్రి కొండపల్లి శ్రీనివాస్, కలెక్టర్ రాంసుందర్‌రెడ్డి ఆదేశించారు. వారి ఆదేశాలతో గ్రామీ ణ నీటి సరఫరా విభాగం ప్రత్యేక దృష్టి సారించింది. దీంతో క్షేత్రస్థాయి నుంచి నివేదికలు తెప్పించుకున్న గ్రామీణ నీటి సరఫరా విభాగం ఉన్నతాధికారులు ప్రక్షాళన చర్యలకు శ్రీకారం చుట్టారు. తక్షణమే అన్ని రక్షిత తాగునీటి పథకాలు, ట్యాంకర్లలో తగిన మోతాదులో క్లోరినేషన్ చేయాలని నిర్ణయించారు. నదీతీర ప్రాంతా ల్లో ఉన్న గ్రామాలకు నీటిని అందించే ఇన్‌ఫిల్టర్ బావుల వద్ద వరదనీరు చేరింది. అలాంటి చోట్ల నీటిని వాటర్ ట్యాంకులకు లిఫ్ట్ చేయొద్దని అధికారులకు సూచించారు. విజయనగరం జిల్లా పరిధిలోని 777 గ్రామాలు ఉండగా.. వీటిలో నివసించే ప్రజలకు నీటి సరఫరా కోసం 150 బావులు, 30 రక్షిత తాగునీటి పథకాలు, 15,800 చేతిబోర్లు ఉన్నాయి. అయితే నదీ పరివాహక ప్రాంతాల్లో ఉన్న 7 రక్షిత తాగునీటి బావులు, పథకాలు ప్రస్తుతం వరదనీటిలో ఉన్నాయి. వీటి పరిధిలో ఉన్న 150 గ్రామాలకు తాగునీటి సరఫరా ప్రశ్నార్థకంగా మారింది. ఈ నేపథ్యంలో మంత్రి, కలెక్టర్ ఆదేశాల మేరకు ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు ఈ 150 గ్రామాల ప్రజలకు ట్యాంకర్ల ద్వారా సురక్షితమైన తాగునీరును అందిస్తున్నారు. ప్రస్తుతం ఆయా పథకాల పరిధిలో తాగునీరు సరఫరా అయ్యే పైపులైన్లలో మట్టి, బురదను తొలగించే కార్యక్రమం జరుగుతుంది. అదే విధంగా రక్షిత తాగునీటి పథకాలు, బావులు, బోర్ల వద్ద ప్రత్యేకంగా పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఆయా ప్రాంతాల్లో చేరిన బురదను తొలగించి, బీచింగ్ పౌడర్ వేయడంతో పాటు ఆయా ట్యాంకులను కూడా యుద్ధ ప్రాతిపదికన శుభ్రం చేయాలని నిర్ణయించారు. ఈ ప్రక్రియ అంతా పూర్తయ్యేసరికి వారం రోజులు పట్టే అవకాశం ఉంది. గోస్తనీ నది పరివాహక ప్రాంతం పరిధిలో దాదాపు మూడు గ్రామాల్లో కూడా ఇదే విధమైన చర్యలు చేపడుతున్నారు. ముఖ్యంగా బురదనీరు రాకుండా తగిన చర్యలు చేపడుతున్నారు.

## గ్రామాల్లో బ్లీచింగ్ చల్లించిన సర్పంచ్



ముసునూరు (ఏలూరు) : అక్టోబరు 31(సందేశం టైమ్స్):తుఫాన్ ప్రభావం వల్ల గ్రామాల్లో మురికినీరు చేరి రోగాల బారినపడకుండా ముందస్తు జాగ్రత్త చర్యలో భాగంగా బ్లీచింగ్ చల్లిస్తున్నట్లు సర్పంచి పేరం కృష్ణ తెలిపారు. మండలంలోని లోపూడి గ్రామపంచాయతీ పరిధిలో జడ్పిటిసి వరికూటి ప్రతాప్, వైస్ ఎంపీపీ కోటగిరి రాజా నాయన ఆధ్వర్యంలో శుక్రవారం బ్లీచింగ్ చల్లించారు. అలాగే మంచినీటి సదుపాయం లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అనారోగ్యం బారినపడకుండా, కలుషిత నీరు తాగకూడదని తెలియజేస్తూ, శుద్ధమైన మంచినీటిని అందజేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బి నరసింహారావు, పంచాయతీ శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## శుభ్రత చర్యలు వెంటనే చేపట్టండి
## రవికుమార్ నాయుడు జడ్పీ సీఈవో

వెదురుకుప్పం అక్టోబరు 31(సందేశం టైమ్స్):మండలంలోని ఎంపీడీవో కార్యాలయం నో జడ్పీ సీఈవో రవికుమార్ నాయుడుఅకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు . ఎంపీడీవో పురుషోత్తం కు తగు సూచనలు సలహాలు ఇచ్చారు. మండలంలో పారిశుధ్య పనులను , శుభ్రత చర్యలను చేపట్టి స్థానికులకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఆయన ఆదేశించారు. నీటి నిల్వలు ఎక్కడ లేకుండా చూడాలని తెలియజేశారు. స్థానిక నాయకులు ఆయనకు మండల పరిస్థితులపై వివరించారు. గతంలో వెదురుకుప్పం ఎంపీడీవో గా ఈయన అందరికీ సుపరిచితులే.. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది స్థానికులు ఉన్నారు.



## మ్యాజిక్ డ్రైన్ నిర్మాణ పనులు పరిశీలించిన కలెక్టర్

గోకవరం (తూర్పు గోదావరి) : అక్టోబరు 31(సందేశం టైమ్స్):మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, గోకవరం మండలము అచ్యుతాపురం గ్రామము నందు నిర్మించిన మ్యాజిక్ డ్రైయిన్ వర్కును తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి పర్యవేక్షించి మ్యూజిక్ డ్రైయిన్ వలన కలుగు ఉపయోగాలు గురించి గ్రామస్థులను అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ వారితో పాటు ఎ. నాగ మల్లేశ్వరరావు , ప్రాజెక్టు డైరెక్టర్, డ్వామా ఎ నాగ మల్లేశ్వరరావు,ఆర్.డి.ఓ శ్రీ కృష్ణ నాయక్,మండల ప్రత్యేక అధికారి శ్రీ



వెంకటరెడ్డి,గోకవరం తహశీల్దార్ పి.రామకృష్ణ, ఎమ్.ఎంపీడీఓ ఎం. గోవింద్, ఎ పిఓ పి.ఎస్. అప్పలరాజు, , టెక్నికల్ అసిస్టెంట్లు ,పంచాయితీ సెక్రటరీ, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## సిఎం మాటలకు భిన్నంగా క్షేత్రస్థాయి పరిస్థితి



–తెనాలిరూరల్, కొల్లిపర, పల్నాడు జిల్లా : అక్టోబరు 31(సందేశం టైమ్స్): మొంథా తుపాను వల్ల పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని, వ్యవసాయ, రెవెన్యూ శాఖ అధికారులు క్షేత్రస్థాయి పరిశీలంచేసి దెబ్బతిన్న పంటలను సత్వరమే నమోదు చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకరరెడ్డి డిమాండ్ చేశారు. తెనాలి డివిజన్ పరిధిలోని బుర్రిపాలెం, కొల్లిపర, దావులూరు, జముడుపాడు గ్రామాల్లో, పల్నాడు జిల్లా నరసరావుపేట మండలంలోని యలమంద, చిన్న తురకపాలెం, చింతలపాలెం, గోనెపూడి గ్రామాల్లో దెబ్బతిన్న పైర్లను రైతు, కౌలుసంఘం నాయకులు గురువారం పరిశీలించారు. అనంతరం తెనాలిలోని సిఐటియు కార్యాలయంలో విలేకర్లతో ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ పొలాలను అధికారులు పరిశీలిస్తారని సిఎం చెబుతున్నా క్షేత్రస్థాయిలో ఆ పరిస్థితి లేదన్నారు. ఇప్పటి వరకు ఎక్కడైనా నమోదు చేశారా? అని ప్రశ్నించారు. పైగా నమోదు చేయాలనే ఆదేశాలు తమకు ఉన్నతాధికా రుల నుండి రాలేదంటూ దావులూరు వీఆర్వో, సచివాలయ, వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించాలని, పంట నష్టాన్ని తక్షణమే నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఎకరా వరికి రూ.25 వేలు, అరటి, పసుపు, క్యాలీఫ్లవర్, తదితర వాణిజ్య పంటలకు రూ.50 వేలు చొప్పున నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని కోరారు. గతంలో రైతులకు ఉపయుక్తంగా ఉన్న పంటల బీమా విధానాన్ని కూటమి ప్రభుత్వం మార్చిందని, రైతుల భాగస్వామ్యం పేరుతో ఉచిత పంటల బీమాకు రైతుల్ని దూరం చేసిందని విమర్శించారు. ఉచిత పంటల బీమా పథకాన్ని పునరుద్ధరించాలన్నారు. సంఘం గుంటూరు జిల్లా ఉపాధ్యక్షులు ఎం.శివసాంబిరెడ్డి మాట్లాడుతూ తుపానుకు ముందు అధిక వర్షాల వల్ల కూడా నిమ్మ తోటలు భారీగా దెబ్బతిన్నాయని, నిమ్మ రైతులనూ ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో రైతుసంఘం కొల్లిపర, దుగ్గిరాల మండల నాయకులు ముక్కంటి, వై.బ్రహ్మేశ్వరరావు పాల్గొన్నారు. పల్నాడు జిల్లా గోనేపూడి గ్రామ వ్యవసాయ సహాయకులు కళ్యాణ్‌బాబుకు వినతి పత్రం అందించిన సందర్భంగా రైతుసంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి ఏపూరి గోపాలరావు, కౌలురైతు సంఘం జిల్లా అధ్యక్షులు కె.రామారావు మాట్లాడారు. పత్తి, వరి, కూరగాయల పంటలతో పాటు ఇటీవల నాటిన మిరప తోటలు దెబ్బతిన్నాయని, నష్టపోయిన రైతులంతా రూ.లక్షల్లో ప్రైవేటు వ్యాపారుల వద్ద అధిక వడ్డీలకు అప్పులు చేసి పెట్టుబడి పెట్టిన చిన్న, సన్నకారు రైతులని అన్నారు. పంట చేతికొచ్చే సమయంలో తుపాను వల్ల వారంతా తీవ్రంగా నష్టపోయారని చెప్పారు. సాగుదారులలో ఎక్కువ మంది కౌలురైతులున్నారని వీరికి ప్రభుత్వం నుంచి ఎటువంటి సహాయం అందడం లేదని చెప్పారు. వీరందరికీ పరిహారం ఇవ్వడంతోపాటు అన్నదాత సుఖీభవ పథకం కింద రూ.20 వేల పెట్టుబడి సాయం ఏకమొత్తంలో అందించాలన్నారు. దెబ్బతిన్న పంటలను సైతం ప్రభుత్వమే నిబంధనల్లేకుండా కొనుగోలు చేయాలన్నారు. కార్యక్రమంలో రైతులు లక్ష్మయ్య, సుంకర చెంచురామరాజు, జాలాది నాగేశ్వరరావు, శ్రీహరి, కందుల రామాంజనేయులు, చేపల కోటేశ్వరరావు, ఇండ్లమూరి లక్ష్మయ్య, చేపల శ్రీనివాసరావు, సుంకర చెంచయ్య పాల్గొన్నారు.

## భగ్గుమంటున్న కూరగాయుల ధరలు



అక్టోబరు 31(సందేశం టైమ్స్):రాజమహేంద్రవరం ప్రతినిధి కూరగాయల ధరలు భగ్గుమంటున్నాయి. మొన్నటివరకూ అందుబాటులో ఉన్నా ప్రస్తుతం ఒక్కసారిగా పెరిగాయి. ప్రతి కూరలోనూ రుచి కోసం వినియోగించే టమాటా 25 కిలోలు బాక్స్ రూ.1000 ధర పలుకుతోంది. అంటే హెూల్‌సేల్‌గా కిలో రూ.40 కాగా, చిల్లరగా కిలో ధర రూ.50 పలుకుతోంది. ఇక మార్కెట్ నుంచి టమాటా బహిరంగ మార్కెట్‌లోకి, గ్రామాలలో వీధులలోకి వచ్చిన తర్వాత కిలో రూ.50 నుంచి రూ.60లకు పైగానే ధర ఉంది. జిల్లాలో మొంథా తుపాను కారణంగా 171 ఎకరాల్లో కూరగాయుల పంటలు నష్టం జరిగిందని అధికారుల ప్రాథమికంగా అంచనా వేశారు. అదేవిధంగా టమాటా సాగు చాలా తక్కువ కావడంతో, మార్కెట్‌లోని వ్యాపారులు అనంతపురం, చిత్తూరు, మదనపల్లి, కర్నూలు, డోన్, కర్నాటకలోని చంతామణి, కోలారు తదితర ప్రాంతాలు నుంచి దిగుమతి చేసుకుంటారు. అక్కడ కూడా పంట నష్టం జరగటం, మరోవైపు కార్తీక మాసం నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా కూరగాయలకు డిమాండ్ పెరగటంతో ఇటీవల దిగుబడి పూర్తిగా తగ్గిపోయింది. గతంలో రోజుకు 1200 బాక్సలు మార్కెట్‌కు రాగా, వారం రోజుల నుంచి కేవలం 800 బాక్సలు మాత్రమే వస్తున్నాయి. వారం రోజుల క్రితం బాక్స్ ధర రూ.500 ఉండగా, ప్రస్తుతం ధర రెట్టింపు పలుకుతోంది. అదేవిధంగా మునగ కాయలు స్థానికంగా దిగుబడి లేకపోవడంతో చెన్నై నుంచి వస్తున్నాయి. అవి కూడా సక్రమంగా రావడం లేదు. ప్రస్తుతానికి కిలో మునగ వంద రూపాయలు ధర పలుకుతోంది. అవి కూడా మార్కెట్‌లో లభించడం లేదు. అయ్యప్ప, ఇతర మాలధారులకు వివిధ దేవాలయాల్లో అన్నదాన కార్యక్రమాలు పెరగడంతో కూరగాయలకు మరింత డిమాండు పెరిగింది. జిల్లాలో వరి పంటలతో పాటు కూరగాయల సాగుపై అధిక శాతంగా రైతుల ఆధారపడి జీవిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా 17,500 ఎకరాల నుంచి 30,000 ఎకరాల వరకు సీజన్ ఆధారంగా కూరగాయల సాగు జరుగుతుంది. వర్షాలకు, పంట దెబ్బతినడంతో ప్రస్తుతం టమోటాకు డిమాండ్ పెరిగింది. చిక్కుడు కిలో రూ.60కు లభించేంది. రూ.80కి పెరిగింది. గోరు చిక్కుడు ధర కిలో రూ.25 నుంచి రూ.60కి, వంకాయ కిలో రూ.30 నుంచి రూ.70కి, కాకరకాయ కిలో రూ.35 నుంచి రూ.50, బెండకాయ కిలో రూ.30 నుంచి రూ.40, బీరకాయ కిలో రూ.40 నుంచి రూ.70కి, బీన్స్ కిలో రూ.40నుంచి రూ.60, క్యాప్సికం రూ.40 నుంచి రూ.60, క్యాబేజీ పువ్వు రూ.20 నుంచి రూ.30, పూదీన రూ.30 నుంచి రూ.80, కొత్తిమీర రూ.20 నుంచి రూ.30, ములక్కాడలు ఒక్కటి రూ.5నుంచి రూ.15, క్యారెట్ రూ.30 నుంచి రూ.50లకు పెరిగింది. బంగాళదుంపలు కిలో రూ. 30 నుంచి రూ. 40 చేరాయి.

## ఐక్యతకు నిదర్శనం దేవదాయ కమిటీలు

రాజమహేంద్రవరం అక్టోబరు 31(సందేశం టైమ్స్):: రాజమహేంద్రవరం అర్బన్ నియోజకవర్గంలో కూటమి పార్టీల నేతల మధ్య ఐక్యతకు నిదర్శనంగా దేవదాయ కమిటీల నియామకం జరిగిందని ఎంఎల్‌ఏ ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. నగర టిడిపి కార్యాలయంలో వివిధ దేవస్థానాలకు నియమించిన కమిటీలను ఆయ. ప్రకటించారు. హితకారిణి సమాజం ట్రస్టు ఛైర్మన్‌గా డాక్టర్ యాళ్ళ ప్రదీప్‌కుమార్, ఉమా కోటిలింగేశ్వర స్వామి దేవస్థానం ఛైర్మన్‌గా కొయ్యల రమణ ప్రకటించారు. హితకారిణి సమాజం డైరెక్టర్లుగా ఆదిరెడ్డి వీర వెంకట సత్యనారాయణ, బండారు శ్రీనివాసరావు, మేడపాటి సాయి భాగ్యలక్ష్మి, కూచర్లపాటి లలితారాణి, గుణ్ణం శ్యామ్ సుందర్, చెరుకుమల్లి అనంత సత్యనాగవల్లి, కొడమళ్ళ శ్రీనివాసరావు, మంచెం విజయకుమార్, తణుకు శేషు కుమారి, కిలారి వెంకట నాగలక్ష్మి, కోటిలింగేశ్వర స్వామి దేవస్థానం డైరెక్టర్లుగా పిల్లి ప్రసాద్, జొన్న సత్యవతి, అలజంగి దేవుడు, నిమిషకవి వెంకటేశ్వరరావు, గుబ్బల గంగాభవాని, జివిఆర్.రెడ్డి, తోట కిరణ్, ముద్దుకూరి అనురాధ, ముంగండ త్రివేణి, సమ్మంగి లక్ష్మీదుర్గలను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఛైర్మన్‌తోపాటు, కూటమి పార్టీల పక్షాన 11 మంది సభ్యుల చొప్పున నియమించామని చెప్పారు. నగరంలోని 14 దేవస్థానాలు ఉన్నాయని, వాటిలో ఇప్పటి వరకూ 12 కమిటీలను నియమించినట్లు చెప్పారు. త్వరలోనే చందా సత్రం, గౌతమీ జీవకారుణ్య సంఘం ట్రస్ట్ బోర్డులను ప్రకటిస్తామని చెప్పారు.



# 4,47,864 ఎకరాల్లో పంట నష్టం



**మొంథా తుఫాన్ దెబ్బతో వరంగల్, ఖమ్మం, సూర్యాపేట, నల్లగొండ జిల్లాల్లో తీవ్ర నష్టం**
**12 జిల్లాల్లోని 179 మండలాల్లో ప్రభావం**
**నష్టపోయిన రైతులు 2.5 లక్షల మందిపైనే..**
**వ్యవసాయ శాఖ ప్రాథమిక నివేదిక**
**సమగ్ర సర్వే తర్వాత పూర్తిస్థాయి నిర్ధారణ**
**ఎకరాకు 10వేలు పరిహారం ప్రకటించే చాన్స్**
**రాష్ట్రవ్యాప్తంగా రోడ్లకు రూ.225 కోట్ల నష్టం**
**అప్రమత్తంగా ఆర్‌అండ్‌బీ: మంత్రి కోమటిరెడ్డి**

హైదరాబాద్, అక్టోబరు 31(సందేశం టైమ్స్):మొంథా తుఫాను రాష్ట్ర రైతాంగం నడ్డివిరిచింది. చేతికొచ్చే దశలో ఉన్న పంటలను ఊహించని విధంగా దెబ్బతీసింది. తుఫాను ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా 4,47,864 ఎకరాల్లో పంట నష్టం జరిగినట్టు వ్యవసాయ శాఖ ప్రాథమిక సర్వేలో గుర్తించింది. ఇందులో సగానికిపైగా వరి పంటే ఉందని.. పత్తి, మొక్కజొన్న, మిర్చి, వేరుశనగ, పప్పుధాన్యాలు, ఇతర పంటలకూ నష్టం జరిగిందని గుర్తించింది. రాష్ట్రంలో 12 జిల్లాల్లోని, 179 మండలాల్లో తుఫాన్ ప్రభావం చూపిందని, 2.53 లక్షల మంది రైతులు పంటలు నష్టపోయారని లెక్కతేల్చింది. ముఖ్యంగా వరంగల్, ఖమ్మం, సూర్యాపేట, నల్లగొండ జిల్లాల్లో పంట నష్టం తీవ్రంగా ఉందని తేల్చింది. ఈ మేరకు గురువారం వ్యవసాయ శాఖ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రాథమిక నివేదికను సమర్పించింది.

ప్రభావిత ప్రాంతాల్లో సర్వే చేసి..

ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్లగొండ, కరీంనగర్ జిల్లాల్లో మొంథా తుఫాను ప్రభావానికి పంటలు దెబ్బతిన్నాయి. కొనుగోలు కేంద్రాల్లో వరి, మక్కలు, పత్తి తడిసిపోయాయి. ఈ క్రమంలో వ్యవసాయ శాఖ బుధ, గురువారాల్లో ప్రాథమిక సర్వే నిర్వహించింది. 2,82,379 ఎకరాల్లో వరి, 1,51,707 ఎకరాల్లో పత్తి, 4,963 ఎకరాల్లో మొక్కజొన్న, 3,613 ఎకరాల్లో మిర్చి, 1,228 ఎకరాల్లో పప్పు ధాన్యాలు, 2,674 ఎకరాల్లో వేరుశనగ, 1,300 ఎకరాల్లో ఉద్యాన పంటలు కలిపి మొత్తం 4,47,864 ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నట్టు గుర్తించింది. అత్యధికంగా వరంగల్ జిల్లాలో 1.30 లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయి. 80,500 మంది రైతులు నష్టపోయారు. ఖమ్మం జిల్లాలో 62,400 ఎకరాలు, సూర్యాపేటలో 56,330, నల్లగొండలో 52,071 ఎకరాల్లో పంటనష్టం జరిగింది. ఇక నష్టంపై పూర్తిస్థాయి సర్వే చేపట్టాలని వ్యవసాయ మంత్రి తుమ్మల అధికారులను ఆదేశించారు.

సమగ్ర సర్వే తర్వాత పంటనష్టం నిర్ధారణ

తుఫాను, భారీ వర్షాలతో వచ్చిన వరదల ప్రభావం ఇంకా తగ్గలేదు. అధికారులు పూర్తిస్థాయిలో క్షేత్ర పర్యటనలు చేయలేదు. సమగ్ర సర్వే చేపడితే పంటనష్టంపై కచ్చితమైన నిర్ధారణకు వచ్చే అవకాశాలున్నాయి. దీనితో వ్యవసాయ, రెవెన్యూ, ఉద్యాన, అనుబంధ శాఖల అధికారులతో బృందాలను ఏర్పాటుచేసి సమగ్ర సర్వే చేపట్టి.. నష్ట శాతాన్ని తేల్చాలని ప్రభుత్వం నిర్ణయించింది. వరద నీళ్లు తగ్గాగానే కొన్ని పంటలు కోలుకునే అవకాశాలు ఉంటాయి. దానికితోడు ఎక్కడైనా, ఏదైనా పంట 33శాతానికి మించి దెబ్బతింటేనే నష్టపరిహారం కోసం సిఫారసు చేయాలనే నిబంధన ఉంది. పంటలు ప్రస్తుమున్న దశను బట్టి నష్టశాతం ఆధారపడి ఉంటుంది. ప్రస్తుతం రాష్ట్రంలో మూడు ప్రధాన పంటలు దిగుబడికి ముందు దశలో ఉండటంతో నష్టశాతం పెరుగుతుందని అధికారులు భావిస్తున్నారు.

# ముందు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలివ్వండి



**1లోపు 900 కోట్లు విడుదల చేయాలి**
**తర్వాతే విజిలెన్స్ విచారణకు సహకరిస్తాం**
**ప్రైవేటు కాలేజీ యాజమాన్య సంఘాలు**
**విజిలెన్స్ దాడులు దుర్మార్గం: సంజయ్**

అక్టోబరు 31(సందేశం టైమ్స్): ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేసిన తర్వాతే విజిలెన్స్ విచారణ నిర్వహించాలని తెలంగాణ ప్రైవేటు కాలేజీల యాజమాన్య సంఘాల సమాఖ్య(ఫాతీ) ప్రభుత్వాన్ని కోరింది. ఫీజు రీయింబర్స్‌మెంట్ పొందుతున్న అన్ని ఉన్నత విద్యాసంస్థల్లో ప్రభుత్వం విజిలెన్స్ విచారణకు ఆదేశించడంపై ఫాతీ గురువారం అత్యవసర కార్యవర్గ సమావేశం నిర్వహించింది. బకాయిల కోసం సమ్మె ప్రకటించిన తర్వాత ప్రభుత్వం విచారణకు ఆదేశించడం కక్ష సాధింపుగా పరిగణిస్తున్నామని ఫాతీ అధ్యక్షుడు నిమ్మగడ్డ రమేష్ బాబు చెప్పారు. ప్రభుత్వం దసరాకు ముందు ఇచ్చిన హామీ మేరకు నవంబరు-1లోపు రూ.900 కోట్లు విడుదల చేయాలని, లేనిపక్షంలో నవంబరు-3 నుంచి అన్ని ప్రైవేటు వృత్తివిద్యా కాలేజీలు నిరవధిక సమ్మెలో పాల్గొంటాయన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు అడిగితే కాలేజీలపై విజిలెన్స్ దాడులు చేయించడం దుర్మార్గమని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. నాలుగేళ్లుగా ఫీజు బకాయిలు చెల్లించకపోతే విద్యా సంస్థలు ఎలా నడుస్తాయని ఆయన ప్రశ్నించారు. ఫీజు బకాయిలు చెల్లించకపోవడంతో 15 లక్షల మంది విద్యార్థులు అల్లాడుతున్నా సోయి లేదని రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలన్న ప్రైవేట్ కాలేజీల యాజమాన్యాలపై విజిలెన్స్ దాడులను ఏఐఎస్ఎఫ్ తప్పుబట్టింది. పెండింగ్‌లో ఉన్న 8వేల కోట్ల బకాయిలు చెల్లించిన తరువాతే తనిఖీలు చేయాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు డిమాండ్ చేశారు.

# బతికున్న వ్యక్తి మార్చురీకి తరలింపు!



నెహ్రూసెంటర్, అక్టోబరు 31(సందేశం టైమ్స్): వైద్యం కోసం వచ్చిన ఓ రోగికి ఆధార్‌కార్డు లేదనే కారణంతో.. సిబ్బంది ఆస్పత్రిలో చేర్చుకోలేదు. అంతటితో ఆగకుండా.. ఆ రోగి అనారోగ్యంతో ఆస్పత్రి ఆవరణలోనే అచేతనంగా పడిపోతే.. చనిపోయాడని పొరపడి మార్చురీకి తరలించిన ఆస్పత్రి సిబ్బంది నిర్లక్ష్యం, మానవత్వాన్ని మంటగలిపేలా చేసింది. మరుసటి రోజు మార్చురీకి వచ్చిన స్వీపర్లు రోగి కదలికల్ని గమనించి పోలీసులకు సమాచారం అందించడంతో విషయం వెలుగులోకి వచ్చింది. ఈ అమానవీయ ఘటన మహబూబాబాద్ ప్రభుత్వాసుపత్రిలో చోటుచేసుకుంది. బాధితుడు, ఆస్పత్రి సిబ్బంది కథనం ప్రకా రం, మహబూబాబాద్ జిల్లా చిన్నగూడూరు మండలం జయ్యారానికి చెందిన ఎల్డి రాజు నడుం, మోకాళ్ల నొప్పులతో బాధపడుతూ వారం రోజుల కిందట వైద్యం కోసం మానుకోట జిల్లా ఆస్పత్రికి వచ్చాడు. అతని వద్ద ఆధార్ కార్డు లేకపోవడంతో ఆస్పత్రిలో చేర్చుకోవడానికి సిబ్బంది నిరాకరించారు. దీంతో రెండు రోజుల పాటు ఆస్పత్రి క్యాంటిన్ ఆవరణలోనే పడికాపులు కాశాడు. సరైన వైద్య సదుపాయం, ఆహారం లేక నీరసించిపోయాడు. దీంతో అచేతన స్థితిలో ఉన్న రాజును చనిపోయాడని భావించిన సిబ్బంది మార్చురీలో భద్రపరిచేందుకు తీసుకువెళ్లారు. అక్కడ బాక్సులు ఖాళీ లేకపోవడంతో అతడిని మార్చురీ ప్రాంగణంలోని గేట్ వద్ద ఉంచారు. కాగా, మరుసటి రోజు ఉదయం మార్చురీ శుభ్రపరచడానికి వచ్చిన స్వీపర్లు.. రాజులో కదలికలు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు ఆస్పత్రికి చేరుకుని వెంటనే ఎమర్జెన్సీ వార్డుకు తరలించారు.

# సీపీఎం సీనియర్ నేత సామినేని రామారావు దారుణ హత్య..



ఖమ్మం:అక్టోబరు 31(సందేశం టైమ్స్): ఖమ్మం జిల్లా చింతకాని మండలంలో దారుణం చోటుచేసుకున్నది. సీపీఎం సీనియర్ నేత, రైతు సంఘం నాయకుడు సామినేని రామారావు హత్యకు గురయ్యారు. శుక్రవారం ఉదయం చింతకాని మండలం పాతర్లపాడులో మార్నింగ్ వాక్‌కు వెళ్లిన రామారావును దుండగులు గొంతుకోచి చంపేశారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. ఘటనకు గల కారణాలపై విచారణ చేపట్టారు. మరో మూడు రోజుల్లో మనవరాలు పెండ్లి ఉండగా రామారావు హత్యకు గురవడంతో ఆయన కుటుంబంలో విషాదం నెలకొన్నది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడిగా, రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శిగా, పాతర్లపాడు గ్రామ సర్పంచ్‌గా రామారావు పనిచేశారు.

# అయ్యప్ప మాల ధరించాడని..



హైదరాబాద్: అక్టోబరు 31(సందేశం టైమ్స్):అయ్యప్పమాల ధరించాడని పాఠశాల యాజమాన్యం విద్యార్థిని తరగతులకు అనుమతించలేదు. దీంతో ఏబీవీపీ ప్రతినిధులు, విద్యార్థి తల్లిదండ్రులు ఆందోళను దిగారు. జీడిమెట్ల పైపులైన్ రోడ్ లోని షేర్‌వుడ్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో నిహాన్ తేజస్ ఆరో తరగతి చదువుతున్నాడు. ఇటీవల అయ్యప్పమాల ధరించాడు. తేజస్ ఈనెల 28న పాఠశాలకు పాఠశాలకు వెళ్లగా యాజమాన్యం అనుమతించకపోవడంతో తిరిగి ఇంటికి వెళ్లిపోయాడు. కూడా ఇలానే జరిగింది. తల్లిదండ్రులను తీసుకొని పాఠశాలకు వెళ్లగా అనుమతించలేదు. విషయం తెలుసుకున్న ఏబీవీపీ మేడ్చల్ జిల్లా కన్వీనర్ మృత్యుంజయ, కొంపల్లి నగర కార్యదర్శి పార్థసారధి, కూకట్‌పల్లి విభాగ్ కన్వీనర్ నగేష్, విద్యార్థి నాయకులతో పాఠశాల గేటు ఎదుట ఆందోళనకు దిగారు. పోలీసులు స్కూల్ ప్రిన్సిపాల్‌తో మాట్లాడడంతో విద్యార్థిని తరగతులకు హాజరయ్యేందుకు అనుమతించారు. ఏబీవీపీ ప్రతినిధులు, విద్యార్థి తల్లిదండ్రులు ఆందోళనను విరమించారు.

# పెళ్లికి వెళ్లి వస్తుండగా ఘోరం.. లారీ ఢీకొని..




అక్టోబరుఅక్టోబరు 31(సందేశం టైమ్స్):హనుమకొండ జిల్లాలో ఘోర దుర్ఘటన చోటు చేసుకుంది. పెళ్లి బృందం వాహనాన్ని లారీ ఢీకొన్న ఘటనలో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు. హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం గోపాలపురం క్రాస్ రోడ్డు వద్ద హైవే రోడ్డుపై ఈ ఘటన చోటు చేసుకుంది. ఈ ఘటనలో ముగ్గురు మృతి చెందగా.. 12కి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. వివరాల్లోకి వెళితే..హనుమకొండ జిల్లాలో విషాధ ఘటన చోటు చేసుకుంది. మహబూబాబాద్ జిల్లా కురవి మండలం సూదన్‌పల్లికి చెందిన యువతికి.. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన యువకుడితో పెళ్లి నిశ్చయమైంది. వరుడి ఇంటి వద్ద వివాహం ఘనంగా జరిగింది. కార్యక్రమం అనంతరం వధువు బంధువులు.. తిరిగి సొంతూరుకు బొలేరో వాహనంలో బయలుదేరారు. అయితే గోపాలపురం క్రాస్ వద్ద వాహనాన్ని ఆపారు. అదే సమయంలో అటుగా వచ్చిన ఓ లారీ బొలేరో వాహనాన్ని బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో బొలేరో వాహనంలో ఉన్న స్వప్న(16), కళమ్మ(55), శ్రీనాథ్(5).. అక్కడికక్కడే మృతి చెందారు. అలాగే 12 మంది తీవ్రంగా గాయపడ్డారు. వారిని చికిత్స నిమిత్తం %వీ+వీ% ఆస్పత్రికి తరలించారు.

# నారాయణ విద్యాసంస్థల్లో మాస్టర్ ఆరేటర్ కాంటెస్ట్




హైదరాబాద్, అక్టోబరు 31(సందేశం టైమ్స్):విద్యార్థుల్లో భావ వ్యక్తీకరణ నైపుణ్యాలు, సృజనాత్మక ఆలోచనలు అభివృద్ధి చేయడం లక్ష్యంగా తమ విద్యార్థులకు 6వ 'మాస్టర్ ఆరేటర్ కాంటెస్ట్' పోటీలు తెలంగాణలో విజయవంతంగా నిర్వహించామని నారాయణ విద్యాసంస్థల యాజమాన్యం తెలిపింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న తమ పాఠశాలల్లో 1-9వ తరగతుల విద్యార్థులకు గత జూలైలో ప్రారంభించిన ఈ పోటీలు ఇటీవలే ముగిశాయని, ఇతర రాష్ట్రాల్లో కొనసాగుతున్నాయని విద్యాసంస్థల డైరెక్టర్లు పి.సింధూర నారాయణ, పి.శరణి నారాయణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 'నేను జంతువులతో మాట్లాడగలిగితే', 'నేను సూపర్ హీరో అయితే', 'ప్రపంచంలో నేను మార్చాలనుకునే ఒక విషయం' వంటి ఆలోచనాత్మక అంశాలపై ప్రాథమిక, ప్రాథమికోన్నత విద్యార్థులు ప్రసంగించారని వారు పేర్కొన్నారు. గుణాత్మక విద్య, లింగ సమానత్వం, ఆరోగ్యం-శ్రేయస్సు, కాలుష్య నియంత్రణ వంటి సామాజిక అంశాలపై 8, 9వ తరగతుల విద్యార్థులు మాట్లాడారని, విజేతలకు బహుమతులు ప్రదానం చేశామని డైరెక్టర్లు తెలిపారు.


# పత్తి రైతుల ఆగ్రహం



నాగర్‌కర్నూల్, అక్టోబరు 31(సందేశం టైమ్స్): కొర్రీలు పెట్టి పత్తిని కొనుగోలు చేయకపోవడంతో నాగర్‌కర్నూల్ మండలం గగ్గలపల్లి శివారులోని కాటన్ మిల్లు ఎదుట రైతులు సాయంత్రం ధర్నా నిర్వహించారు. సీసీఐ అధికారులు పత్తి తడిగా ఉందని, బాగాలేదనే కారణాలు చూపి కొనుగోలు చేయకపోవడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ కళ్ల ముందే దళారులు తెచ్చిన పత్తిని కొనుగోలు చేస్తూ రైతులు తెచ్చిన పత్తికి కొర్రీలు పెట్టడంతో మండిపడ్డారు.రోడ్డుపై భైఠాయించి ధర్నా చేయడంతో ఇటు మంత టి చౌరస్తా, అటు గగ్గలపల్లి వరకు భారీ మొత్తంలో వాహనాలు నిలిచిపోయాయి. సమయానికి కొనుగోలు చేయకపోవడంతో అద్దె వాహనాలకు రెండు మూడు రోజులపాటు కిరాయి చెల్లించాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు కిలోమీటర్ల పొడవునా వందలాది వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పొద్దస్తమానం ఎ దురు చూసి విరక్తి చెందిన రైతులు సా యంత్రం ఒక్కసారిగా రోడ్డెక్కారు. ఈసారి అధికంగా కురిసిన వర్షాలకు చాలా వరకు పంట నష్టపోయామని, చేతికి వచ్చిన కొంత పంటను సైతం బాగాలేదన్న సాకు చూపి కొనకపోవడంతో రైతులు మండిపడ్డారు.



# క్రీడావార్తలు



# చాంపియన్‌ను కొట్టేసి ఫైనల్ బెర్త్ పట్టేసి



నవీ ముంబై: వన్డే వరల్డ్ కప్ చరిత్రలోనే అత్యధిక లక్ష్యాన్ని ఛేదించిన భారత మహిళల జట్టు మూడోసారి ఫైనల్లోకి అడుగుపెట్టింది. జెమీమా రోడ్రిగ్స్ (134 బంతుల్లో 14 ఫోర్లతో 127 నాటౌట్), హర్మన్‌ప్రీత్ కౌర్ (88 బంతుల్లో 10 ఫోర్లు, 2 సిక్స్‌లతో 89) అదరగొట్టడంతో.. గురువారం ఉత్కంఠభరితంగా సాగిన రెండో సెమీసలో డిఫెండింగ్ చాంప్ ఆస్ట్రేలియాను భారత్ 5 వికెట్ల తేడాతో చిత్తు చేసింది. తొలుత ఆస్ట్రేలియా 49.5 ఓవర్లలో 338 పరుగులకు ఆలౌటైంది. ఫోబీ లిచ్‌ఫీల్డ్ (119), ఎలీస్ పెర్రీ (77), ఆష్లే గార్డ్‌నర్ (63) శ్రమ వృథా అయింది. శ్రీచరణి, దీప్తి చెరో రెండు వికెట్లు పడగొట్టారు. ఛేదనలో భారత్ 48.3 ఓవర్లలో 341/5 స్కోరు చేసి గెలిచింది. రిచా ఘోష్ (26) దూకుడుగా ఆడింది. కిమ్ గార్త్, సదర్లాండ్ చెరో రెండు వికెట్లు పడగొట్టారు. ఓపెనర్‌గా షఫాలీని ఎంపిక చేయ గా.. హర్లీన్ డియోల్ స్థానంలో అమన్‌జోత్ కౌర్ టీమ్‌లోకి వచ్చింది. జెమీమా 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్'గా నిలిచింది. కాగా భారత్–దక్షిణాఫ్రికా జట్ల మధ్య ఫైనల్ మ్యాచ్ ఆదివారం జరుగుతుంది.

%ఆందోళనకు గురైనా.. : భారీ ఛేదనలో జెమీమా జట్టును ముందుండి నడిపించింది. కెప్టెన్ హర్మన్‌తో కలిసి మూడో వికెట్‌కు 167 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పిన రోడ్రి గ్స్.. దీప్తి శర్మ (24), రిచా, అమన్‌జోత్ కౌర్ (15 నాటౌట్)తో కలసి జట్టును విజయ తీరాలకు చేర్చింది. ఓపెనర్ షఫాలీ వర్మ (10) స్వల్ప స్కోరుకే వెనుదిరిగిం ది. అయితే, మరో ఓపెనర్ స్మృతి మంధాన (24), వన్‌డౌన్ బ్యాటర్ జెమీమా రెండో వికెట్‌కు 46 పరుగుల భాగస్వామ్యంతో ఆదుకొనే ప్రయత్నం చేశారు. కానీ, లెగ్‌సైడ్‌లో వెళ్తున్న బంతిని కదిలించి మరీ మంధాన అవుట్ కావడంతో భారత్ 59/2తో నిలిచింది. అయితే, రోడ్రిగ్స్‌కు కెప్టెన్ హర్మన్ జత కావడంతో స్కోరు ఊపందుకొంది. స్ట్రయిక్ రొటేట్ చేస్తూనే వీలుచిక్కినప్పుడల్లా షాట్లు ఆడుతూ రన్‌రేట్‌ను నియంత్రణలో ఉంచారు. ఈ క్రమంలో జెమీమా అర్ధ శతకం పూర్తి చేసుకోగా.. ఆ తర్వాత కౌర్ జోరందుకొంది. 29వ ఓవర్‌లో సింగిల్‌తో ఫిఫ్టీ పూర్తి చేసుకొన్న హర్మన్ ఆ తర్వాత రెండు భారీ సిక్స్‌లతో దూకుడు పెంచింది. దీంతో 32వ ఓవర్‌లో టీమ్ స్కోరు 200 మార్క్ దాటింది. ఈ క్రమంలో వరుస బౌండ్రీలతో విరుచుకుపడుతున్న కౌర్‌ను సదర్లాండ్ అవుట్ చేసింది. ఈ దశలో దీప్తితో కలసి జెమీమా జట్టును గెలిపించే బాధ్యత భుజాన వేసుకొంది. కానీ, చివరి 10 ఓవర్లలో 82 పరుగులు కావల్సి ఉండగా.. దీప్తి రనౌట్ అయింది. అనంతరం క్రీజులోకి వచ్చిన రిచా అటాకింగ్ ఆటతో ఆసీస్ బౌలర్లపై ఆధిపత్యం ప్రదర్శించే ప్రయత్నం చేసింది. మరోవైపు బౌండ్రీతో సెంచరీ పూర్తి చేసుకొన్న రోడ్రిగ్స్.. సదర్లాండ్ బౌలింగ్‌లో మెక్‌గ్రాత్ క్యాచ్ చేజార్చడంతో బతికిపోయింది. 45వ ఓవర్‌లో గార్డ్‌నర్ బౌలింగ్‌లో రిచా 6,4తో జోరు చూపడంతో.. సమీకరణం 34 బంతుల్లో 30 పరుగులకు దిగివచ్చింది. కీలక సమయంలో రిచాను అవుట్ చేసిన సదర్లాండ్ ఉత్కంఠ రేపింది. కానీ, అమన్‌జోత్, జెమీమా చెరో రెండు బౌండ్రీలతో మోతెక్కించడంతో.. భారత్ 9 బంతులు మిగిలుండగానే విజయాన్ని అందుకొంది.

బ్రేకులేసిన చరణి..: ఓపెనర్ లిచ్‌ఫీల్డ్, పెర్రీ రెండో వికెట్‌కు 155 పరుగుల దూకుడైన భాగస్వామ్యంతో ఆసీస్ భారీ స్కోరు చేసింది. ఒకదశలో స్కోరు 400 మార్క్ దాటేలా కనిపించింది. కానీ, చివరి 16.1 ఓవర్లలో 118 పరుగులకు 8 వికెట్లు పడగొట్టిన భారత బౌలర్లు ఆసీస్ జోరుకు కొంతమేర బ్రేకులు వేశారు. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన ఆసీస్ స్వల్ప స్కోరుకే కెప్టెన్ హీలీ (5) వికెట్ కోల్పోయింది. కానీ, ఆ ఆనందం ఎంతోసేపు నిలవలేదు. లిచ్‌ఫీల్డ్, పెర్రీ క్రీజులో నిలదొక్కుకోవడంతో పరుగుల వరద పారింది. ముఖ్యంగా లిచ్‌ఫీల్డ్ గతితప్పిన భారత బౌలింగ్‌ను ఉతికి ఆరేసింది. ఫీల్డింగ్ కూడా పేలవంగా ఉండడంతో ఫోబి స్వేచ్ఛగా బ్యాటింగ్ చేసింది. ఆమెను నియంత్రించడానికి హర్మన్‌ప్రీత్ బౌలర్లను మార్చి ప్రయోగించిన ఫలితం దక్కలేదు. ఈ క్రమంలో శతకం పూర్తి చేసుకొన్న లిచ్‌ఫీల్డ్‌ను అమన్‌జోత్ బౌల్డ్ చేసి జట్టుకు ఊరటనిచ్చింది. ఆ తర్వాత బెత్ మూనీ (24), సదర్లాండ్ (3)ను చరణి అవుట్ చేయడంతో స్కోరు వేగం మందగించింది. ఫిఫ్టీ పూర్తి చేసుకొన్న పెర్రీని రాధ బౌల్డ్ చేసింది. కానీ, డెత్ ఓవర్లలో గార్డ్‌నర్ ఎడాపెడా షాట్లతో చెలరేగడంతో ఆసీస్ 330కి పైగా స్కోరు సాధించింది.

స్కోరుబోర్డుజి

ఆస్ట్రేలియా: హీలీ (బి) క్రాంతి 5, లిచ్‌ఫీల్డ్ (బి) అమన్‌జోత్ 119, పెర్రీ (బి) రాధ 77, బెత్ మూనీ (సి) జెమీమా (బి) చరణి 24, సదర్లాండ్ (సి అండ్ బి) చరణి 3, గార్డ్‌నర్ (రనౌట్/క్రాంతి) 63, మెక్‌గ్రాత్ (రనౌట్/జెమీమా) 12, కిమ్ గార్త్ (రనౌట్/అమన్‌జోత్) 17, కింగ్ (సి) రిచా (బి) దీప్తి 4, మోలినెక్స్ (బి) దీప్తి 0, మేగన్ షట్ (నాటౌట్) 1బీ ఎక్స్‌ట్రాలు: 13బీ మొత్తం: 49.5 ఓవర్లలో 338 ఆలౌట్‌బీ వికెట్ల పతనం: 1-25, 2-180, 3-220, 4-228, 5-243, 6-265, 7-331, 8-336, 9-336బీ బౌలింగ్: రేణుక 8-0-39-0, క్రాంతి గౌడ్ 6-0-58-1, శ్రీచరణి 10-0-49-2, దీప్తి శర్మ 9.5-0-73-2, అమన్‌జోత్ 8-0-51-1, రాధ 8-0-66-1.

భారత్: షఫాలీ (ఎల్బీ) గార్త్ 10, మంధాన (సి) హీలీ (బి) గార్త్ 24, జెమీమా (నాటౌట్) 127, హర్మన్ (సి) గార్డ్‌నర్ (బి) సదర్లాండ్ 89, దీప్తి (రనౌట్/గార్త్) 24, రిచా (సి) గార్త్ (బి) సదర్లాండ్ 26, అమన్‌జోత్ (నాటౌట్) 15బీ ఎక్స్‌ట్రాలు: 26బీ మొత్తం: 48.3 ఓవర్లలో 341/5బీ వికెట్ల పతనం: 1-13, 2-59, 3-226, 4-264, 5-310బీ బౌలింగ్: మేగన్ షట్ 6-0-40-0, కిమ్ గార్త్ 7-0-46-2, గార్డ్‌నర్ 8-0-55-0, మోలినెక్స్ 6.3-0-44-0, సదర్లాండ్ 10-0-69-2, అలానా కింగ్ 9-0-58-0, తహిల 2-0-19-0.

# మెల్‌బోర్న్‌లో మోతెక్కించేనా



మెల్‌బోర్న్: ఐదు టీ20ల సిరీసలో ఆరంభ మ్యాచ్ వర్షంతో రద్దయిన వేళ.. శుక్రవారం భారత్–ఆస్ట్రేలియా జట్లు మరో పోరుకు సిద్ధమయ్యాయి. ప్రఖ్యాత మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్ (ఎంసీసీ)లో జరిగే ఈ రెండో టీ20లో నెగ్గి బోణీ చేసేందుకు ఇరుజట్లూ ఎదురుచూస్తున్నాయి. పొట్టి వరల్డ్‌కప్ విజేతగానే కాకుండా ఇటీవలి ఆసియాకప్ టీ20 టోర్నీని గెలిచిన భారత్ బుధవారం నాటి తొలి మ్యాచ్‌ను ఆత్మవిశ్వాసంతో ఆరంభించింది. 9.4 ఓవర్ల ఆటే సాగినా 97/1 స్కోరుతో సరైన ట్రాక్‌లో ఉన్నట్టు కనిపించింది. కెప్టెన్ సూర్యకుమార్ 24 బంతుల్లోనే 39 రన్స్‌తో మునుపటి ఫామ్‌ను అందుకోవడంతో పాటు, హాజెల్‌వుడ్ ఓవర్‌లో ఏకంగా 125మీ. దూరం బాదిన సిక్సర్‌తో ఆసీసను బెదరగొట్టాడు. అటు ఓపెనర్ గిల్ మాత్రం క్రీజులో కుదురుకున్నాడు. మరో ఓపెనర్ అభిషేక్ కాన్‌బెర్రాలో విఫలమైనా.. ఎంసీజీలో చెలరేగాలనుకుంటున్నాడు. మిడిలార్డర్‌లో తిలక్, శాంసన్, దూబే కీలకం కానున్నారు. మరోవైపు ఐదుగురు బ్యాటర్లు, ముగ్గురు ఆల్‌రౌండర్లు, ముగ్గురు బౌలర్లతో తొలి మ్యాచ్ ఆడిన జట్టు నేటి మ్యాచ్‌లోనూ ఇదే కాంబినేషన్‌ను కొనసాగించవచ్చు. అదే జరిగితే పేసర్ అర్ష్‌దీప్ బెంచీకి పరిమితం కాక తప్పదు. అతనికన్నా హర్షిత్ మెరుగైన బ్యాటర్ కావడంతో కోచ్ గంభీర్ అతడి వైపే మొగ్గుచూపుతున్నాడు. అయితే కుల్దీప్, వరుణ్‌లలో ఒక్కరికే చాన్స్ కల్పిస్తే అర్ష్‌దీపను తీసుకోవచ్చు.

ఎదురుదాడే లక్ష్యంగా..: భారత్ తరహాలోనే ఆస్ట్రేలియా కూడా ఆరంభం నుంచే ఎదురుదాడికి దిగుతోంది. ఓపెనర్లు హెడ్, మార్ష్ మెరుపు ఆరంభాలతో భారీ స్కోరు అందుకోవాలనుకుంటోంది. ఆ తర్వాత ఇన్‌గ్లిస, డేవిడ్, స్టొయినిస్ బ్యాట్లు ఝుళిపిస్తే భారత బౌలర్లకు కష్టమే. ఇక పేసర్ హాజెల్‌వుడ్‌కు ఈ సిరీసలో ఇదే చివరి మ్యాచ్. రాబోయే యాషెస్ సిరీస్ కోసం అతడికి విశ్రాంతినివ్వనున్నారు. బార్ట్‌లెట్, ఎలిస్, స్పిన్నర్ కునేమన్ బౌలింగ్‌పై ఆధారపడి ఉంది.

# టీమిండియా టార్గెట్ ఎంతంటే..?




మహిళల వన్డే ప్రపంచ కప్‌లో భాగంగా రెండో సెమీ ఫైనల్‌లో టీమిండియా–ఆస్ట్రేలియా తలపడుతున్నాయి. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఆసీస్ 49.5 ఓవర్లలో 338 పరుగులు చేసి ఆలౌటైంది. దీంతో టీమిండియాకు 339 పరుగుల భారీ టార్గెట్‌ను నిర్దేశించింది. ఓపెనర్ లీచ్ ఫీల్డ్(119) సూపర్ సెంచరీతో అదరగొట్టింది. లీచ్ కేవలం 93 బంతుల్లో 17 ఫోర్లు, 3 సిక్స్‌ల సాయంతో 119 పరుగులు చేసింది. ఎలీస్ పెర్రీ(77) హాఫ్ సెంచరీతో రాణించింది. ఆష్లీన్ గార్డ్‌నర్(63) చివర్లో మెరుపులు మెరిపించింది. బెత్ మూనీ(24), కిమ్ గార్త్(17),తాహిలా మెక్‌గ్రాత్(12) పరుగులు చేశారు. భారత బౌలర్లలో శ్రీ చరణి 2, దీప్తి శర్మ 2, క్రాంతి గౌడ్, అమన్‌జ్యోత్ కౌర్, రాధా యాదవ్ తలో వికెట్ పడగొట్టారు.

ఇద్దరు రనౌట్..

దూకుడుగా ఆడుతున్న ఆసీస్ బ్యాటర్లను భారత బౌలర్లు కట్టడి చేయడంలో విఫలమయ్యారు. దీని వల్ల ఆసీస్ 338 భారీ పరుగులు చేయగలిగింది. లీచ్ ఫీల్డ్, ఎలీస్ పెర్రీ కలిసి రెండో వికెట్‌కు 155 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. లీచ్ ఫీల్డ్ ఔటయ్యాక.. ఆసీస్ బ్యాటర్లు ఒక్కొక్కరిగా పెవిలియన్ బాట పట్టారు. 265 పరుగులు వద్ద తాలియా మెక్‌గ్రాత్(12) రనౌట్‌గా వెనుదిరిగింది. అద్భుతమైన త్రోతో జెమీమా రోడ్రిగ్స్ మెక్‌గ్రాత్‌ను ఔట్ చేసింది. 331 పరుగుల వద్ద ఆసీస్ ఏడో వికెట్ కోల్పోయింది. రాధా యాదవ్ బౌలింగ్‌లో మంచి ఫామ్‌లో ఉన్న గార్డ్‌నర్(63)ను క్రాంతి గౌడ్ అద్భుతమైన త్రోతో పెవిలియన్‌కు పంపింది.

# కేకేఆర్‌లోకి రోహిత్ శర్మ!




ఇంటర్నెట్ డెస్క్: ఐపీఎల్ 2026 సమీపిస్తోంది. ప్రస్తుతం అందరిలో ఒకటే ప్రశ్న.. రోహిత్ శర్మ ముంబై ఇండియన్స్‌ను వీడి కేకేఆర్(లో చేరనున్నాడా?. అయితే ఐపీఎల్ 2026కి ముందు కేకేఆర్ చేసిన ఓ సోషల్ మీడియా పోస్ట్ ఈ వార్తలకు మరింత బలం చేకూర్చింది. రోహిత్( అత్యంత సన్నిహితుడు.. తాజాగా కేకేఆర్ హెడ్ కోచ్‌గా నియమితుడైన అభిషేక్ నాయర్ మార్గదర్శకత్వంలో రోహిత్ కేకేఆర్‌లో ఆడే అవకాశాలు లేకపోలేదని అభిమానులు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ వార్తలన్నీ జోరుగా ప్రచారం అవుతున్న నేపథ్యంలో.. ముంబై ఇండియన్స్ కూడా సోషల్ మీడియాలో ఓ పోస్ట్ పెట్టింది. 'సూర్యుడు మళ్లీ రేపు ఉదయిస్తాడు. కానీ రాత్రిపూట ఉదయించడం అసాధ్యం!' అని పేర్కొంది. ఈ పోస్ట్ బట్టి రోహిత్ శర్మ ముంబైని వదిలి వెళ్లడం అసాధ్యం అని అభిమానులు అనుకుంటున్నారు. మరోవైపు రోహిత్ శర్మ, అభిషేక్ నాయర్ స్నేహం కూడా ఈ చర్చకు మరింత ఊతమిచ్చింది. అభిషేక్ రోహిత్‌కు ఫిట్‌నెస్ ట్రైనింగ్‌లో గైడ్ చేశాడు. నాయర్ సూచనలతో జిమ్‌లో కసరత్తులు చేసి హిట్‌మ్యాన్ ఏకంగా పది కిలోల బరువు తగ్గి అద్భుత ఫామ్‌ను తిరిగి సాధించారు. ఆస్ట్రేలియాతో వన్డే సిరీస్‌లో ఓ సెంచరీ, హాఫ్ సెంచరీ సాధించి అదరగొట్టాడు. ఈ ఫామ్‌తో రోహిత్ తొలిసారిగా ఐసీసీ వన్డే బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో నిలిచాడు. ఈ నేపథ్యంలో కేకేఆర్ తన ఎక్స్ ఖాతాలో రోహిత్ శర్మకు శుభాకాంక్షలు తెలియజేసింది. 'మీరు ప్రపంచంలోనే అగ్రస్థానంలో ఉన్నారు.. దీనికి మీరు అర్హులు, అభినందనలు రోహిత్' అంటూ పేర్కొంది. అయితే ఒక అభిమాని ఆ పోస్ట్‌కి 'అయితే కన్ఫామ్ అనుకోవచ్చా..?' అని కామెంట్ చేయగా కేకేఆర్ స్పందించింది. 'నంబర్ 1 వన్డే బ్యాటర్ కన్ఫామ్' అంటూ సమాధానం ఇచ్చింది. ఆ వ్యక్తి వెంటనే 'అంటే హిట్‌మ్యాన్ కేకేఆర్‌లో చేరినట్టే..' అని రిప్లై ఇవ్వడంతో ఈ సంభాషణ క్షణాల్లోనే వైరల్ అయింది. అయితే ఇప్పటివరకు రోహిత్ శర్మ ఈ అంశంపై అధికారికంగా స్పందించలేదు.

# స్మృతి పెళ్లి ఎప్పుడంటే..?




భారత స్టార్ క్రికెటర్ స్మృతి మంధానత్వరలోనే పెళ్లి పీటలు ఎక్కబోతోంది. వచ్చే నెలలోనే తన ప్రియుడు, ప్రముఖ సంగీత దర్శకుడు పలాశ్ ముచ్చల్‌ను ఆమె వివాహం చేసుకోనున్నారు. నవంబర్ 20న స్మృతి పెళ్లి జరగనున్నట్లు తెలుస్తుంది. వారి పెళ్లి వేడుకలు మంధాన సొంతూరు సాంగ్లీలో జరగనున్నట్లు సమాచారం.

ఇండోర్ కోడలు కాబోతోంది..

ప్రస్తుతం వన్డే ప్రపంచ కప్‌లో బిజీగా ఉన్న స్మృతి.. ఈ టోర్నీ ముగిసిన తర్వాత పెళ్లి పనుల్లో నిమగ్నం కానున్నట్లు తెలుస్తోంది. మంధాన చాలా కాలంగా బాలీవుడ్ సంగీత దర్శకుడు పలాశ్ ముచ్చల్‌తో ప్రేమలో ఉన్న విషయం తెలిసిందే. 2019 నుంచి డేటింగ్ చేస్తున్న ఈ జంట గతేడాది తమ ఐదో వార్షికోత్సవం అంటూ రిలేషన్‌షిప్ గురించి అభిమానులతో పంచుకున్నారు. ఆ తర్వాత ప్రతి వేడుకలోనూ ఇద్దరు కలిసి కనిపించారు. పలాశ్ స్మృతితో పాటు టీమిండియా టూర్లకు కూడా వెళ్తుంటాడు. ఇటీవలే 'స్మృతి త్వరలోనే ఇండోర్ కోడలు కాబోతోంది' అంటూ పలాశ్ తమ పెళ్లి గురించి సంకేతాలు ఇచ్చాడు.

పలాశ్ ముచ్చల్ గురించి తెలుసా?

పలాశ్ మే 22, 1995న మార్వారీ కుటుంబంలో జన్మించాడు. ఆయన.. ప్రముఖ గాయకురాలు పాలక్ ముచ్చల్ సోదరుడు. తన సోదరిలాగే పలాశ్ కూడా అనేక పాటలను స్వర పరిచాడు, పాడాడు. దాంతోపాటు ఆయన రాజ్‌పాల్ యాదవ్–రుబీనా దిలైక్ నటించిన 'అర్ధ్' చిత్రానికి దర్శకత్వం వహించాడు. పలాష్ తరచుగా తన సోదరి పాలక్‌తో కలిసి ప్రత్యక్ష ప్రదర్శనలు ఇస్తుంటాడు.

# బిజినెస్



## పసిడీలా క్యూ3లో 16 శాతం తగ్గిన బంగారం గిరాకీ

న్యూఢిల్లీ: ధరలు రికార్డు స్థాయికి పెరగడంతో ఈ జూలై–సెప్టెంబరు త్రైమాసికం (క్యూ3)లో పసిడి గిరాకీ 16 శాతం తగ్గి 209.4 టన్నులకు పరిమితమైందని ప్రపంచ స్వర్ణ మండలి (డబ్ల్యూజీసీ) గురువారం విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. గత ఏడాదిలో ఇదే కాలానికి డిమాండ్ 248.3 టన్నులుగా నమోదైంది. అయితే, అధిక ధరల కారణంగా ఈ క్యూ3లో బంగారం గిరాకీ విలువ వార్షిక ప్రాతిపదికన 23 శాతం పెరిగి రూ.2,03,240 కోట్లకు చేరిందని రిపోర్టు తెలిపింది. 2024లో ఇదే సమయానికిది రూ.1,65,380 కోట్లుగా ఉంది. డబ్ల్యూజీసీ నివేదికలో మరిన్ని విషయాలు.. ఈ క్యూ3లో బంగారం నగల గిరాకీ వార్షిక ప్రాతిపదికన 31 శాతం తగ్గి 117.7 టన్నులకు పడిపోయింది. డిమాండ్ విలువ మాత్రం దాదాపు గత ఏడాది స్థాయిలోనే (రూ.1,14,270 కోట్లుగా) నమోదైంది. పసిడిలో పెట్టుబడుల డిమాండ్ పరిమాణం పరంగా 20 శాతం పెరిగి 91.6 టన్నులకు చేరుకోగా.. పెట్టుబడుల విలువ 74 శాతం పెరిగి రూ.88,970 కోట్లకు ఎగబాకింది. గడిచిన మూడు నెలల్లో దేశంలోకి బంగారం దిగుమతులు 37 శాతం తగ్గి 194.6 టన్నులకు పరిమితమైంది. గత ఏడాదిలో ఇదే సమయానికి 308.2 టన్నులు దిగుమతైంది. పాత బంగారం పునర్ వినియోగం కూడా 7 తగ్గి 21.8 టన్నులుగా నమోదైంది.

క్యూ3 సగటు ధర రూ.97,074

గడిచిన మూడు నెలలకు బంగారం సగటు ధర (దిగుమతి సుంకం, జీఎస్టీ మినహాయించి) రూ.97,074.9గా నమోదైంది. గత ఏడాదిలో ఇదే కాలానికి నమోదైన సగటు ధర రూ.66,614.1తో పోలిస్తే 46 శాతం పెరిగింది. అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ గోల్డ్ సగటు రేటు 2,474.3 డాలర్ల నుంచి 3,456.5 డాలర్లకు పెరిగింది.

ఏడాది గిరాకీ 600–700 టన్నులు

ఈ సంవత్సరం మొత్తానికి పసడి గిరాకీ 600–700 టన్నుల స్థాయిలో నమోదు కావచ్చని డబ్ల్యూజీసీ అంచనా వేసింది. గడిచిన 9 నెలలకు (జనవరి–సెప్టెంబరు) డిమాండ్ 462.4 టన్నులుగా ఉంది.




పపంచవ్యాప్త గిరాకీ 1,313 టన్నులు

ఈ జూలై–సెప్టెంబరు కాలానికి ప్రపంచవ్యాప్తంగా పసిడి డిమాండ్ రికార్డు స్థాయిలో 1,313 టన్నులకు పెరిగింది. ఆయా దేశాల సెంట్రల్ బ్యాంక్‌లు జోరుగా పసిడి కొనుగోలు చేయడం, ఆర్థిక అనిశ్చితుల నేపథ్యంలో ఈ విలువైన లోహంలోకి రికార్డు స్థాయిలో పెట్టుబడులు వచ్చి చేరడం ఇందుకు కారణం.

క్యూ4లో బలమైన గిరాకీ

దీర్ఘకాలంలో విలువ పెంచేదిగా బంగారంపై భారత వినియోగదారులకు ఉన్న నిబద్ధతను తాజా గణాంకాలు నొక్కి చెబుతున్నాయి. క్యూ3లో గిరాకీ పరిమాణం 16్న తగ్గినా, విలువపరంగా 23్న పెరగడాన్ని విస్మరించలేం. భారత వినియోగదారుల తలసరి ఆదాయంతో పాటు ఖర్చు పెట్టే స్థోమత కూడా క్రమంగా పెరుగుతోంది. దీపావళి సీజన్‌లో బంగారం విక్రయాలు భారీగా జరిగాయని విక్రేతల నుంచి సంకేతాలందుతున్నాయి. పెళ్లిళ్ల సీజన్ కూడా ఉన్నందున నాలుగో త్రైమాసికం (అక్టోబరు–డిసెంబరు)లో బలమైన గిరాకీ నమోదు కానుందని ధీమాగా ఉన్నాం.

## మళ్లీ పెరిగిన బంగారం ధర.. ఎంతంటే..?

ఇంటర్నెట్ డెస్క్: బంగారం కొనుగోలు చేయాలనుకునే వారికి మరోసారి షాక్ తగిలింది. గత వారం రోజులుగా తగ్గుతూ వస్తున్న బంగారం ధర ఒక్కసారిగా పెరిగింది. ఇవాళ(శుక్రవారం) ఉదయం నిలకడగా ఉన్న పసిడికి ఇప్పుడు ఒక్కసారిగా రెక్కలొచ్చాయి. నిన్న(గురువారం) ఒక్కరోజే తులంపై రూ.1,940 తగ్గిన ధర.. ఇవాళ రూ.1,200 పెరిగింది. దీంతో ప్రస్తుతం దేశంలో 24 క్యారెట్ల స్వచ్ఛమైన 10 గ్రాముల బంగారం




ధర రూ.1,22,680 ఉంది. అయితే.. బంగారం ధరలు ఒక్కసారిగా పెరటంతో పెట్టుబడిదారుల్లో ఉత్సాహం నెలకొంది.

## రూ 3 లక్షల కోట్ల సంపద ఆవిరి



ముంబై: భారత స్టాక్ మార్కెట్ సూచీలు గురువారం భారీగా నష్టపోయాయి. సెన్సెక్స్ 592.67 పాయింట్లు క్షీణించి 84,404.46 వద్దకు జారుకోగా.. నిఫ్టీ 176.05 పాయింట్ల పతనమై 25,877.85 వద్ద ముగిసింది. సెన్సెక్స్‌లోని 30 నమోదిత కంపెనీల్లో 23 నష్టపోయాయి. ఈక్విటీ వర్గాల సంపదగా భావించే బీఎసఈ నమోదిత కంపెనీల మొత్తం మార్కెట్ విలువ దాదాపు రూ.3 లక్షల కోట్లు తగ్గి రూ.472.36 లక్షల కోట్లకు పడిపోయింది. 4న గ్రో ఐపీఓ: స్టాక్ బ్రోకింగ్ సేవల యాప్ 'గ్రో' మాతృసంస్థ బిలియన్ బ్రెయిన్స్ గ్యారేజ్ వెంచర్స్ రూ.6,632 కోట్ల తొలి పబ్లిక్ ఆఫరింగ్ (ఐపీఓ) వచ్చే నెల 4న ప్రారంభమై 7న ముగియనుంది. ఇష్యూ ధరల శ్రేణిని కంపెనీ రూ.95 –100గా నిర్ణయించింది.

## కెనరా బ్యాంక్ లాభం రూ 4774 కోట్లు



ప్రభుత్వ రంగంలోని కెనరా బ్యాంక్.. సెప్టెంబరుతో ముగిసిన ద్వితీయ త్రైమాసికం (క్యూ2)లో ప్రోత్సాహకర ఫలితాలను ప్రకటించింది. జూలై–సెప్టెంబరు త్రైమాసికానికి గాను బ్యాంక్ నికర లాభం 19 శాతం వృద్ధి చెంది రూ.4,774 కోట్లకు చేరుకుంది. గత ఏడాది ఇదే కాలంలో లాభం రూ.4,015 కోట్లుగా ఉంది. త్రైమాసిక కాలంలో మొండి బకాయిలు గణనీయంగా తగ్గటం ఎంతగానో కలిసి వచ్చిందని బ్యాంక్ ఎండీ, సీఈఓ కే సత్యనారాయణ రాజు వెల్లడించారు. సమీక్షా త్రైమాసికంలో మొత్తం ఆదాయం కూడా రూ.34,721 కోట్ల నుంచి రూ.38,598 కోట్లకు పెరిగిందన్నారు. ఈ కాలంలో బ్యాంక్ వడ్డీ ఆదాయం కూడా రూ.29,740 కోట్ల నుంచి రూ.31,544 కోట్లకు పెరగగా నికర వడ్డీ ఆదాయం మాత్రం రూ.9,315 కోట్ల నుంచి రూ.9,141 కోట్లకు తగ్గింది. బ్యాంక్ మొత్తం డిపాజిట్లు 13.4 శాతం వృద్ధి చెంది రూ.15,27,922 కోట్లకు చేరుకున్నాయి. మొత్తం అడ్వాన్సులు కూడా 13.7 శాతం పెరిగి రూ.11,51,041 కోట్లకు చేరుకున్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో నికర వడ్డీ మార్జిన్ (ఎన్ఐఎం) 2.75–2.8 శాతం సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు బ్యాంక్ తెలిపింది.

తగ్గిన మొండి బకాయిలు: సమీక్షా త్రైమాసికంలో బ్యాంక్ స్థూల నిరర్థక ఆస్తులు (జీఎన్‌పీఏ) 3.73 శాతం నుంచి 2.35 శాతానికి తగ్గగా నికర ఎన్‌పీఏలు కూడా 0.98 శాతం నుంచి 0.54 శాతానికి తగ్గినట్లు బ్యాంక్ పేర్కొంది. మరోవైపు మొండి పద్దుల కోసం చేసిన కేటాయింపులు రూ.2,587 కోట్ల నుంచి రూ.1,504 కోట్లకు తగ్గినట్లు తెలిపింది. అలాగే ప్రొవిజన్ కవరేజీ నిష్పత్తి (పీసీఆర్) 90.89 శాతం నుంచి 93.59 శాతానికి పెరిగిందని పేర్కొంది. కాగా వ్యాపార విస్తరణకు సంబంధించి బ్యాంక్ వద్ద ప్రస్తుతం సరిపడా నిధులు ఉన్నాయని, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో అదనపు నిధులను సమీకరించాల్సిన అవసరం లేదని బ్యాంక్ ఎండీ సత్యనారాయణ రాజు తెలిపారు.

అమరావతిలో రీజినల్ కార్యాలయం

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో కెనరా బ్యాంక్ రీజినల్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయనున్నట్లు సత్యనారాయణ రాజు వెల్లడించారు. ఇందుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వంతో ఇప్పటికే చర్చించినట్లు ఆయన చెప్పారు. అయితే మొంథా తుపాను కారణంగా భూమి కేటాయింపు వాయిదా పడిందన్నారు. రూ.50 కోట్లతో పూర్తి హంగులతో ఈ ప్రాంతీయ కార్యాలయాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ఆయన చెప్పారు. రీజినల్ ఆఫీసతో పాటు జోనల్ ఆఫీస్, రిటైల్, ఎంఎసఎంఈ విభాగాలకు సంబంధించి కార్యాలయాలు అనుబంధంగా ఉంటాయని రాజు తెలిపారు.

## ఎంపిక చేసిన జియో 5జీ యూజర్లకు ఉచితంగా గూగుల్ ఏఐ ప్రో సేవలు

న్యూఢిల్లీ: రిలయన్స్ ఇండస్ట్రీస్ కృత్రిమ మేధ(ఏఐ) అనుబంధ విభాగమైన రిలయన్స్ ఇంటెలిజెన్స్ తాజాగా గూగుల్‌తో భాగస్వామ్యం కుదుర్చుకుంది. తద్వారా రిలయన్స్ జియోకు చెందిన ఎంపిక చేసిన (18–25 ఏళ్లలోపు) 5జీ వినియోగదారులకు రూ.35,100 విలువైన 'గూగుల్ ఏఐ ప్రో' సేవలను 18 నెలల పాటు ఉచితంగా అందించనున్నట్లు రిలయన్స్ ఇండస్ట్రీస్ గురువారం ప్రకటించింది. ఈ ఉచిత సేవల్లో భాగంగా గూగుల్ జెమినీ యాప్‌లో జెమినీ 2.5 ప్రో మోడల్ యాక్సెసతో పాటు అన్‌లిమిటెడ్ చాట్స్, 2 టీబీ క్లౌడ్ స్టోరేజీ, వీఈఓ 3.1పై




వీడియో జనరేషన్, నానో బనానా ద్వారా ఇమేజ్ జనరేషన్, అధ్యయనం, పరిశోధన కోసం నోట్‌బుక్ ఎల్ఎంకు విస్తృత యాక్సెస సహా ఇతర అధునిక ఏఐ టూల్స్‌ను వినియోగించుకునే అవకాశం అర్హులైన వినియోగదారులకు లభించనుంది.

## పవర్‌గ్రిడ్‌కు 220 కేవీ ఎం జీఐఎస్ తోషిబా




: దేశీయంగా తయారైన తొలి 220 కేవీ మొబైల్ గ్యాస్ ఇన్సులేటెడ్ స్విచ్‌గేర్ (ఎం–జీఐఎస్) వ్యవస్థను పవర్‌గ్రిడ్ కార్పొరేషన్‌కు అందించినట్టు తోషిబా ట్రాన్స్‌మిషన్ అండ్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ (టీటీడీఐ) ప్రకటించింది. తెలంగాణలోని టీటీడీఐ తయారీ కేంద్రంలో ఈ స్విచ్ గేర్‌ను అభివృద్ధి చేసినట్లు తెలిపింది. స్థలం తక్కువగా ఉన్న ప్రాంతాల్లో అధిక వోల్టేజీ విద్యుత్ పంపిణీకి జీఐఎస్ వ్యవస్థను ఉపయోగిస్తారని కంపెనీ తెలిపింది.

## మేఘా ఇంజనీరింగ్ చేతికి టీఏక్యూఏ నైవేలీ పవర్ ప్లాంట్

హైదరాబాద్ కేంద్రంగా ఉన్న మేఘా ఇంజనీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ (ఎంఈఐఎల్).. తమిళనాడులోని టీఏక్యూఏ నైవేలీ పవర్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్‌ను చేజిక్కించుకుంది. అబుదాబీ నేషనల్ ఎనర్జీ కంపెనీ పీజేఎస్‌సీ (టీఏక్యూఏ) నుంచి 100 శాతం వాటాలను అనుబంధ సంస్థ ఎంఈఐఎల్ ఎనర్జీ కొనుగోలు చేసిందని మేఘా ఇంజనీరింగ్ వెల్లడించింది. అయితే ఎంత మొత్తానికి ఈ వాటాను కొనుగోలు చేసిందనే వివరాలను మాత్రం వెల్లడించలేదు. టీఏక్యూఏ నైవేలీ పవర్ ప్లాంట్ ప్రస్తుతం తమిళనాడులో 250 మెగావాట్ల సామర్థ్యం గల లిగ్నైట్ ఆధారిత విద్యుదుత్పత్తి ప్లాంట్‌ను నిర్వహిస్తోంది. తమిళనాడు విద్యుత్ పంపిణీ సంస్థలకు విద్యుత్‌ను సరఫరా చేసేందుకు టీఏక్యూఏ నైవేలీ ఇప్పటికే దీర్ఘకాలిక ఒప్పందాలు కూడా కుదుర్చుకుంది. ఇప్పటికే ఎంఈఐఎల్‌కు ఉన్న 5,200 మెగావాట్ల విద్యుదుత్పత్తి సామర్థ్యం గల పోర్టుఫోలియోను ఈ కొనుగోలుతో మరింతగా విస్తరించే అవకాశం లభిస్తుందని



తెలిపింది. వ్యూహాత్మక పెట్టుబడుల ద్వారా ఇంధన రంగంలో కార్యకలాపాలు మరింతగా విస్తరించే అవకాశం లభించనుందని ఎంఈఐఎల్ గ్రూప్ సీఎఫ్ఓ

TGTEL/25/A0348 TITLE: Sandhesham Times 3-82,Ananthagiri, Singavaram, SURYAPET, Telangana,508 206 Gmail : sandeshamtimes@gmail.com Website:https://sandeshamtimes.com Publisher Press (Name & Address) SUNDAY PRINTING PRESS 3-4297,SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADHESH-522 006